
9వ విడత హరితహారం పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో 9వ విడత హరితహారం కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాసంబంధిత అధికారులను ఆదేశించారు. 9వ విడత హరితహారం పై సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 సంవత్సరం జిల్లాలో 40.88 లక్షల మొక్కలు నాటాలని, మున్సిపాలిటీలో, గ్రామాలలో మొక్కలు నాటేందుకు గుర్తించిన ప్రాంతాలలో మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షాలు ప్రారంభమయ్యాయని , వచ్చే 4 రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ సమయాన్ని గుంతలు తవ్వకానికి వినియోగించుకోవాలని సూచించారు. హరితహారం కింద నాటే మొక్కల వివరాలు నిర్ణిత నమూనా ఫారం లో ప్రణాలికలను నమోదు చేసి అందచేయాలని, నర్సరీలో మొక్కల పెంపకం పై అటవీ అధికారులు సాంకేతిక పరిజ్ఞానం,మార్గదర్శకాలు అందజేయాలని సూచించారు. జిల్లాలో రోడ్లవెంబడి మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటడం రెండవ ప్రాధాన్యత కింద తీసుకోవాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే దిశగా మొక్కలు నాటడానికి 3వ ప్రాధాన్యత కింద తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ పురుషోత్తం, జెడ్పి సిఈఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్, అనిల్, ఎంపీడీఓలు, ఎఫ్డీఓ, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.







ఉమ్మడి వరంగల్.... 'జలమయం'

ఉప్పొంగిన ఊరంచ,
మోరంచ, చలివాగు, మానేరు వాగులు
ప్రమాదకరంగా తాడిచెర్ల ఊర చెరువు
మత్తడి పోస్తున్న గుండ్లవాగు ప్రాజెక్ట్
పాకాల సరస్సు నీటిమట్టం 22 ఫీట్లు
చలివాగు నీటిమట్టం 23 ఫీట్లు
గణప సముద్రం చెరువు నీటిమట్టం
22 అడుగులు
ఉదతంగా ప్రవహిస్తున్న ఆకేరు చెక్ డ్యామ్
జలపాతాల వద్ద హెచ్చరికలు జారీ
ఏజెన్సీలో నీట మునిగిన
వరినార్లు, పంట పొలాలు
పలు చోట్ల స్తంభించిన రాకపోకలు

నవతెలంగాణ-విలేకర్లు

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన జీవనం స్థంభించిపోయింది. అతలాకుతలమైంది. చెరువులు, కుంటలు, వాగులు నిండడంతో పాటు పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వరంగల్-ఖమ్మం రోడ్డు మొత్తం జలమయం కాగా రాకపోకలు స్థంభించిపోయాయి. నగరంలో ఎక్కడ చూసినా కాలనీలన్ని కుంటలను తలపిస్తున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. ప్రాజెక్టుల్లో నీటిమట్టం పెరిగింది. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, జలాపాతాల వద్ద అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశలో పాలకులు, అధికారులు నిమగ్నమయ్యారు. ఎప్పటికప్పుడు అధకారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

గణపురం : జయశంకర్‌భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు నీటిమట్టం మంగళవారం నాటికి 22 అడుగులకు చేరుకుంది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వేలబుచ్చుతున్నారు. గతంలో అడుగంటిపోయిన ఘనపసముద్రం చెరువు ప్రస్తుతం నీటిమట్టం పెరిగి కళకళలాడుతోంది. ఈ చెరువు నుండే మిషన్ భగీరథ కు నాలుగు మండలాలకు నీటిని తరలిస్తున్నారు. 30 అడుగుల చేరుకుంటే మత్తడిపడే అవకాశం ఉంది. చెల్పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో, గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో భారీగా నీరు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మోరంచవాగు ఉదతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని చిన్నచిన్న కుంటలు మత్తల్లు పడుతున్నాయి.

గోవిందరావుపేట : మండలంలోని కర్ల పెల్లి గ్రామపంచాయతీ పరిధి గుండ్ల వాగు ప్రాజెక్ట్ మంగళవారం తెల్లవారుజాము నుండి అలుగు పోస్తోంది. పది రోజుల నుండి రెండు తుఫానుల ద్వారా వర్షాలు విస్తతంగా కురియడంతో గుండ్ల వాగు ప్రాజెక్ట్ ఉదతంగా ప్రవహించింది. ఫలితంగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 25 అడుగులకు చేరింది. ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల కింద సుమారు నాలుగువేల ఎకరాలు ఆయకట్టు సాగు కానుంది. కానీ ఈ ప్రాజెక్టు రెవెన్యూ పరిధిలోకి రాకపోవడం పంట కాలువలను తీయకపోవడంతో కేవలం రెండు వేల ఎకరాల సాగుకే పరిమితమైందని, అది కూడా రైతులు సొంతంగా కాలువలు తీసుకొని పారించుకుంటున్నామని తెలుపుతున్నారు. మిషన్ కాకతీయ సమయం నుండి రైతులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి నీటపారుదల శాఖ అధికారులు నివేదికలు పంపి రెవెన్యూ పరిధిలో చేర్చి పంట కాలువలను తీస్తే ఖరీఫ్, రబీ రెండు పంటలకు సమద్ధిగా నీరు అందుతుందని రైతులు చెబుతున్నారు. కాగా మండలంలో మత్తడి పోస్తున్న మొట్టమొదటి చెరువుగా గుండ్ల వాగు ప్రాజెక్టు నిలిచింది.

మల్హర్‌రావు : మండలంలోని చిన్నతరహా ప్రాజెక్టులైన కాపురం చెరువు, బొగ్గుల వాగు ప్రాజెక్టులతోపాటు కుంటలు, చేరువులు,వాగుల్లో నిరుచేరి నిండు కుండల్లా మారాయి. మండల కేంద్రమైన తాడిచెర్ల ఉరచేరువులోకి అదనపు వరద నీరు చేరడంతో చెరువు ప్రమాదకరంగా మారింది. ఏ క్షణంలోనైనా చెరువుకు గండి పడే అవకాశం ఉందని ఆయకట్టు రైతులు, గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కుమ్మరి కుంట ఓసిపిలో కోల్పోవడంతో ఆవరద నీరు పాత ఎస్సికాలనిలోని ఇండ్లలోకి చేరింది. మానేరు వైపు వెళ్లే అదనపు వరద నీరు ఉరచెరువులోకి రావడంతో ప్రక్కనున్న ఇండ్లలోకి వరద నీరు చేరి ఇండ్లన్నీ జలమయం అయ్యాయి. ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు,ఇరిగేషన్ డిఈ మధుసూదన్ రావు స్థానిక ఊర చెరువును పరిశీలించారు. వరద నీటి ప్రవాహం మానేరులోకి వెళ్ళడానికి ఉన్న కల్వర్టులను ఓసిపి అధికారులు తొలగించి కరకట్ట నిర్మాణం చేయడం ద్వారానే అటువైపు నీరు వెళ్లకుండా అదనపు నీరు చెరువులోకి చేరి చెరువు ప్రమాదకరంగా మారిందని అభిప్రాయపడ్డారు. ఓసిపి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని. చెరువులోకి విషపు నీరు రాకుండా చూడాలని మత్స్యకారులు, రైతులు కోరారు.

చెరువు బాధ్యత అధికారులదే : ఎంపీపీ మలహల్‌రావు

తాడిచెర్ల ఊడర చెరువుకు వరద ముంపుతో భవిష్యత్ లో ఎలాంటి ప్రమాదం సంభవించినా పూర్తి బాధ్యత ఓసిపి అధికారులదే. మానేరు వైపు వెళ్లే దాదాపు 500 ఎకరాల సాగుకు సరిపడా వరద నీటిని చెరువులోకి మళ్లించడంతోనే చెరువుకు ప్రమాదం పొంచి ఉంది. గతంలో అదనపు వరద నీరు చెరువులోకి రాకుండా కల్వర్టుల ద్వారా మానేరులోకి వెళ్ళేది. కల్వర్టులు తొలగించి కరకట్ట నిర్మాణం చేయడంతో అదనపు వరద నీరు చెరువులోకి చేరి ప్రమాదకరంగా మారింది.



అప్రమత్తంగా ఉండాలి

: కొయ్యూర్ ఎస్ఐ నరేశ్

భారీ వర్షాలకు మండలంలోని మానేరు నదిలో వరద ఉధతి పెరుగుతుందని, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రైతులు, పశువుల కాపరులు,చేపల వేటకు వెళ్లేవారు ఎట్టి పరిస్థితుల్లో మానేరు వద్దకు వెళ్లవద్దు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ స్టేషన్, అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



ఖానాపురం : కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాకాల సరస్సు నీటిమట్టం 22 ఫీట్లకు చేరుకుంది. వరుసగా కురుస్తున్న వర్షాలతో పాకాల ప్రకతి ఆనందాల వీక్షించడానికి పర్యాటకుల తాకిడి పెరిగింది. పాకల సరస్సు కింద ఆయకట్టు రైతులు రెండు పంటలకు సరిపోను పాకల సరస్సులో నీళ్లు ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు.



శాయంపేట : చలివాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరి నిండుకుండలా మారి జలకళను సంతరించుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 23 ఫీట్ల నీటి మట్టం చేరుకుంది. ప్రాజెక్టులోకి ఉధతంగా వరద నీరు చేరడంతో అలుగు పడుతుంది. అధికారులు భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. యువకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రాజెక్టు సమీపంలోకి ఎవరు రావద్దని హెచ్చరికలు జారీచేస్తున్నారు. మత్స్య కార్మికులు చేపల వేటకు యువకులు ప్రాజెక్టుల్లో ఈతకు వెళ్ళవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.



చిట్యాల : భారీ వర్షం కారణంగా మండల కేంద్రం లోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా నీరు నిలిచి వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మండలాన్ని ఎంతో అభివద్ధి చేస్తున్నామని అధిక నిధులు కేటాయిస్తున్నామని అంటున్నారే కానీ శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు మండల కేంద్రం ప్రధాన రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు, వ్యాపారస్తులు చెబుతున్నారు. ఆరు నెలల క్రితం డబల్ రోడ్డు వేయగా నాణ్యత పాటించకపోవడంతో రోడ్డు పైనే నీరు నిలుస్తోంది. పాలకులు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి ఇరువైపులా సైడ్ కాలనీ ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.



చిట్యాల :మండలంలోని నవాబుపేట గ్రామ శివారు చలివాగు అందుకు తండా గిద్దె ముత్తారం వెంచరామి గ్రామాలలోని మోరాంచ ఉదతంగా ప్రవహిస్తుంది. కాలువ పల్లి సమీపంలోని మానేరు వాగు ఉదతంగా ప్రవహిస్తోంది. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఇండ్లలోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన గురవుతున్నారు అధికారులు పర్యవేక్షించాలని ప్రజలు వేడుకుంటున్నారు. మండలంలోని గిద్ద ముత్తారం గ్రామపంచాయతీ శివారు లంబడి తండ గ్రామల మధ్యలోని లోవ లెవెల్ బ్రిడ్జిపై ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఇరు గ్రామాలకు సంబం ధాలు తెగిపోయాయి. ఈ బ్రిడ్జిని ఐ లెవెల్ చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు. సంబంధిత అధికారులు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.



బ్రిడ్జి పనులు నిలిచిపోయాయి

: మాజీ ఎంపీటీసీ శీలోతు వెంకట్

భారీ వర్షాల కారణంగా లంబడి తండా గ్రామంలో ప్రజల ఇండ్లకు నీళ్లు వస్తున్నాయి. ఎలాగైనా అధికారులు అప్రమత్తంగా ఉండి ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సమాచారం అందించే విధంగా సహాయక నెంబర్లు ఏర్పాటు చేయాలి. భారీగా వరద నీరు చేరడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మోరంచ బ్రిడ్జి పనులుకూడా నిలిచిపోయాయి.

పర్వతగిరి : పర్వతగిరి మండలంలోని ఆయా గ్రామాల్లో రోడ్లపైకి వరదలు రావడం తో మంగళవారం పూర్తిగా రాకపోకలు స్తంభించాయి. ప్రధానంగా కల్లెడ, ఆకేరు వాగు వరదలతో పాత బ్రిడ్జి వద్ద ఉధతంగా వరద ప్రవహిస్తోంది. దీంతో అన్నారం షరీఫ్, కల్లెడ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోపనపల్లి, కొంకపాక,తురుకల సోమారం డబుల్ బెడ్రూం ల వద్ద రోడ్లపైకి వచ్చిన వరద నీరు ఇండ్ల లోకి చేరుకుంది. కొంకపాక, గోపనపల్లి,అనం తరం గ్రామాల మధ్య చెరువుల,వాగుల నుండి వచ్చే వరద ఉధతి కారణంగా రాకపోకలు స్తంభించాయి. కల్లెడ గ్రామంలో ఆకేరు వాగు ఉదతంగా ప్రవహిస్తోంది. వాగు సమీపంలోని పంట పొలాలన్నీ పూర్తిగా నీట మునిగి పోయాయి. దీంతో రెండు 16 కేవిఏ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి, 11 కేవి స్థంబాలు మూడు విరిపోయాయని ఏడి ఈ చంద్రమౌళి తెలిపారు. తురుకల సోమవారం, తీగరాజుపల్లి గ్రామాల మధ్యలో వరద కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు వరద ఉధతి ఎక్కువగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నడికూడ :మండలంలోని కంఠాత్మకూర్ వాగు పొంగి పొర్లడండంతో పరకాల హనుమకొండ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకిరువైపులా రెవెన్యూ సిబ్బందితో ముళ్ళ కంచె అడ్డంగా వేసి ప్రయాణికులు వాగు దాటకుండా దామెర ఎస్సై రాజేందర్ చర్యలు చేపట్టారు. పంచాయతీ సిబ్బంది స మ్మెలో ఉన్నా కూడా మానవతా దక్ప థంతో ప్రయాణికులకు అంతరాయం కలగకుండా పనిచేశారు. లోలెవెల్ బ్రిడ్జిపై వరద తగ్గేవరకు ప్రయాణికులు అటువైపుగా వెళ్లకూడదని ఎస్ఐ తెలిపారు.

నర్సంపేట : డివిజన్ వ్యాప్తంగా మూడ్రోజులుగా కురు స్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు అలుగులు పడి పరవళ్ల తొక్కుతు న్నాయి. పలు మార్గాలలో వాగుల ప్రవాహ ఉధతితో రాకపోకలు నిలిచిపోయాయి. వాగుల వద్ద పోలీసులు సహాయ చర్యల కు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. ఈ పరిస్థితుల్లో అత్యధిక మంది ప్రయాణాలను మానుకొని ఇండ్లకే పరిమితమయ్యారు. అ త్యవసరాలు ఉన్నవారు ప్రత్యా మ్నాయ మార్గాల మీదుగా వ్య యప్రయాసాలకోర్చి గమ్యానికి చేరుకోవడం కన్పించింది. చారిత్ర క పాకాల సరస్సులోకి 21 అడు గుల నీరు చేరుకొంది. మాధన్నపేట పెద్ద చెరువు 17 అడుగులకు మించి నీరు చేరుకొని అడుగు ఎత్తులో మత్తడి పరవళ్ల తొక్కుతోంది. పై భాగంలోని నల్లబెల్లి మండలంలోని రంగయ్య చెరువు అలుగుపడి వాగులు పొంగి పొర్లుతున్నాయి. డివి జన్ లోని 323 చెరువు, కుంటలు నిండుకుండలా తలపిస్తున్నాయి. వరద ఉధతి వల్ల నర్సంపేట -నెక్కొండ ప్రధాన రహదారిలో ముగ్ధంపురం వాగు, గురిజాల పెద్దం చెరువు, మాధన్నపేట వట్టెవాగు అలుగుపడి వాగు తీవ్రంగా ప్రవహిస్తున్నాయి. ఈ రోడ్డు మార్గాలలో రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు రిస్క్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మరో రెండ్రోజుల పాటు ఇలాగే పడుతాయని వాతావరణ శాఖ ప్రకటించగా పత్తి పంట జాలువారి దెబ్బతినే అవకాశం లేకపోలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బయ్యారం : ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పెద్ద చెరువు తీవ్ర ఉద్రిక్తంగా 4 అడుగుల ఎత్తులో మత్తడి పోస్తుంది. మండల పరిధి చింతోని గుంపు, పెద్ద గుట్ట, ఏడు బావులు జలపాతాల వద్ద సందర్శకులు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఏజెన్సీ గ్రామమైన మోట్లతిమ్మాపురం గ్రామ సమీపంలోని రాళ్ళ (వట్టి) వాగు ఉదతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని పాకాల యేరు, అలిగేరు ఉధతంగా ప్రవహిస్తున్నాయి.

కొత్తగూడ : ఏజెన్సీ మండలం కొత్తగూడలోని మొండ్రాయిగూడెం,వేలుబెల్లి కత్తెర్ల వాగు, ముస్మి వాగు, గాదె వాగు, గుంజేడుతోగు, బుర్కపల్లి వాగు, వేలుబెల్లి వాగు లు ఉదతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాగుల వద్ద అధికారులు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాగులకు అడ్డంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్లను నిలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే ఉపాధ్యాయులు సైతం వాగులు ఉదతంగా ప్రవహిస్తుండటంతో పాఠశాలలకు వెళ్లలేక వెనతిరిగి పోయారు. రైతన్నలు పోసుకున్న వరి నార్లు, పత్తి మొక్కజొన్న లాంటి పంట పొలాలు నీట మునిగాయి.

వాగులు దాటే సాహసం చేయొద్దు

: తహసిల్దార్ చందా నరేష్, కొత్తగూడ

వాగులు ఉదతంగా ప్రవహిస్తున్నందున ప్రజలెవరు వాగులు దాటే సాహసం చేసి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తహసీల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ భారతి వాహనదారులకు, ప్రయాణికులకు, ప్రజలకు సూచించారు.

ఎస్సారెస్పీ రోడ్డుకు గండి

శాయంపేట : శాయంపేట గ్రామంలోని మచ్చర్లయ్య గుట్ట సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వ పక్కన రోడ్డుకు గండి పడింది. కాల్వ పక్కనే మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు చలివాగు ప్రాజెక్టు నుండి కాకతీయ టెక్స్టైల్ పార్క్ వరకు చేపడుతుండడంతో వర్షాలకు గండిపడి రోడ్డు కోతకు గురైందని రైతులు తెలిపారు. విషయం ్న తెలుసుకున్న వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ గండిని పరిశీలించారు. ఎస్సారెస్పీ అధికారులకు ఫోన్లో సమాచారం అందించారు. వెంటనే గండిని పూడ్చివేసి మరమ్మత్తు పనులు చేపట్టాలని, సాగునీరు వధా కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

పాక్షికంగా కూలిన 8 ఇండ్లు

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో బొమ్మకంటి ముత్యాలు, బొమ్మకంటి కుమారస్వామి, దిడ్డీ ప్రమీల, బత్తిని పాణి, రాయరాకుల సమ్మయ్యలకు చెందిన ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ చొరవ తీసుకొని బాధితులను వారి బంధువుల ఇండ్లకు పంపించారు. నేరేడుపల్లె గ్రామంలో పెండేల రాజు, జనగాని ఓద లక్ష్మి, హరికష్ణ లకు చెందిన ఇండ్లు పాక్షికంగా కూలి పోయాయి. ఇల్లు కూలిపోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి దష్టికి తీసుకెళ్తామని సర్పంచులు బొమ్మకంటి సాంబయ్య, ఆకుతోట రాజేష్ తెలిపారు. బాధితులకు భరోసా ఇచ్చారు.

భారీ వర్షానికి ఇల్లు నేలమట్టం

నల్లబెల్లి :మూడు రోజుల నుండి కురుస్తున్న అతి భారీ వర్షాలకు ఇల్లు కూలి నేలమట్టం అయిన సంఘటన మండలంలోనీ లెంకాలపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఏర్కొండ రాములు ఇల్లు వర్షాలకు తడిసి పూర్తిగా ఒక్క గది కూలి నేలమట్టమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం జరగలేదు. వర్షం వల్ల ఇంట్లోని నిత్యవసర వస్తువులు తడిసిపోయి దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ఉన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.

రోడ్డుపై నేల వాలిన వక్షం

శాయంపేట : కొత్తగట్టు సింగారం, ఆత్మకూరు మండలం కొత్తగట్టు సమీపంలో రెండు మండలాల బార్డర్లో నేషనల్ హైవే పై పెద్ద వక్షం కూలిపోయి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుపై కూలిన చెట్టును తొలగించి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



వడ్డెర కాలనీపై పాలకుల శీతకన్ను

ఆత్మకూర్ : హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట జయశంకర్ జన్మస్థానంలోని వడ్డెర కాలనీ వాసులు అధికారులు, ప్రజా ప్రతినిధుల రాక కోసం కంటి మీద కునుకు లేకుండా ఎదురుచూస్తున్నారు .కరెంటు లేకుండా,కాలనీకి మొత్తానికి ఒకే నల్లాతో కాలం వెల్లదీస్తున్నారు. పది సంవత్సరాల క్రితం ఎన్నికల ముందు అధికార పార్టీ నేతలు,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి వచ్చి వడ్డెర కాలనీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకొని గుండెలకు హత్తుకున్నారు. మీ కుటుంబాలకు అండగా నిలుస్తామ మిషన్ భగీరథ పథకంలో ఇంటి ఇంటికి నల్లాలు ఇస్తాం, కాలానికి సిమెంట్ రోడ్లు వేయించి అందరికి డబుల్ బెడ్ రూమ్ గహాలను అందచేస్తామని భరోసానిచ్చారు. నేటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేస్తే కేవలం నాలుగు ట్రాక్టర్ల మొరం పోసి ముఖం చాటేశారు. సంవత్సరాలు గడుస్తున్నా కూడా రోడ్లు గాని డ్రైనేజీ గాని విద్యుత్ ఏర్పాటు చేయకపోవడం దారుణం. ప్రస్తుం వర్షం కారణంగా కాలనీ మొత్తం జలమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లోకి నీరు చేరడంతో గిన్నెలతో ఎత్తిపోస్తున్న పరిస్థితి.



వరదలతో వరంగల్ తూర్పు అతలాకుతలం

ముంపు ప్రాంతాలను ఎమ్మెల్యే, మేయర్ పరిశీలన

నవతెలంగాణ - మట్టెవాడ

గత మూడు మూడు రోజులుగా దంచి కొడుతున్న వర్షాలతో వరంగల్ తూర్పు అతలాకుతలం అయింది. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లు ముంపు వాకిట నిలిచాయి. లోతట్టు డివిజన్ ప్రజలను వివిధ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపు నేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ముంపు ప్రాంతాలలో పర్యటించారు. నాలుగు అడుగుల లోతు నీటిలో తేలియడుతున్న 28వ డివిజన్ ట్యాంక్ బండ్ పక్కన ఆనుకొని ఉన్న ఎన్టీఆర్ నగర్ కాలనీలో, బందావన కాలనీ వరద ప్రాంతాలను ఎమ్మెల్యే నరేందర్ ట్రాక్టర్ పై వెళ్లారు. అధికారులను సమన్వయ పరుచుకుంటూ వరద ప్రాంతాలను పరిశీలించారు. ముంపు ప్రాంతాలు కాశికుంటా,ఎస్ఆర్ఆర్ తోట,సాకరాశి కుంట,డీకే నగర్,సాయి నగర్,ఎన్టీయార్ నగర్ కాలనీ పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ ప్రావీణ్యసిపి రంగనాథ్,డీసీపీ భారీ, కమిషనర్ రిజ్వాన్ బాషా,ఏసీపీ బోనాల కిషన్,సిఐలు,స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే అద్దాల మేడలు కాదు

ములుగు ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం కాకుండా వెనుకబడిన ప్రాంతాల అభివద్ధికి సహకరించాలని, అభివద్ధి అంటే అద్దాల మేడలు.. రంగు రంగుల గోడలు కాదని, ప్రతి పేదవాడి నైతిక అభివద్ధే రాష్ట్ర, దేశ అభివద్ధి అని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రములో మహర్షి కాలేజీ ఎదుట జాతీయ రహదారిపై నిలిచిన వరద నీటిని ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలాల నుండి కాలువలు సరిగా లేక పోవడం మూలాన వరుద నీరు జాతీయ రహదారి పై నిలువటం తో ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్లు మొత్తం దెబ్బతిని ఇండ్లలోకి వరద నీరు చేరుతోందన్నారు. మారుమూల గ్రామాలలో ఉన్న ప్రజలు రోడ్లు లేక ఉన్న రోడ్లు బురుద మాయమై ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి కనపడట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, గోవిందారావు పేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కష్ణ, మండల ఇన్‌చార్జి కొంపెల్లీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సీతారాం నాయక్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నునేటి శ్యామ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ రాజీనామా చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



మణిపూర్ హింసాత్మక ఘటనలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై జరుగుతున్న దాడులకు అత్యాచారాలకు హింస ఘటనలకు నిరసనగా మానుకోటలో మంగళవారం భారీ ప్రదర్శన నిర్వ హించారు. నల్ల బ్యాడ్జీలతో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు పాల్గొన్న మాట్లాడారు. మణిపూర్ రా ష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బయ టికి రాకుండా ఇంటర్నెట్ బంద్ చేసి దాచిపెడుతుందని దుయ్యబట్టారు. మైనార్టీలకు చెందిన ప్రార్థన మందిరాలను కూల్చివేశారని, 40వేలకుపైగా ఆస్తి నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీకి అనుకూలంగా ఉన్న మెజార్టీ వర్గానికి చెందిన ప్రభుత్వాన్ని కాపాడడం కోసం ప్రధాని మోడీ మణిపూర్ హింసాత్మక ప్రకటనలను బయటికి రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. మైనార్టీ వర్గాలకు అండగా ఉన్న రిజర్వేషన్లను చట్టాలను మెజార్టీ వర్గాలకు వర్తింప చేయడంతో ఆదివాసీలు ఆందోళన చేస్తుండగా హింసా త్మక ఘటనకు పాల్పడుతున్నారని అన్నారు. సైనికుల భార్యలను సైతం చెరబడుతున్నారని అన్నారు. మణిపూర్ పోలీస్ స్టేషన్ లోని తుపాకులు బిజెపి అనుబంధ కార్యకర్తల చేతుల్లోకి వెళ్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. సేవ్ మణిపూర్ సేవ్ ఇండియా నినాదంతో వామపక్షాలు మహిపూర్ అండగా పోరాడుతాయని అన్నారు. మణిపూర్ ఘటనలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, బానోతు సీతారాం, కుర్ర మహేష్, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి, నాయకులు పెరుగు కుమార్, వేషపల్లి నవీన్, శంకర్ సాంబలక్ష్మి, వెంకన్న పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం

ఐక్యంగా ఉద్యమించాలి : ఐద్వా

నవతెలంగాణ-గోవిందరావుపేట



సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వివక్షతకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు చేయాలని అవసరమైతే తిరగబడాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఐద్వా జిల్లా జనరల్ బాడీ సమావేశం కారం రజిత అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా లక్ష్మీ హాజరై మాట్లా డుతూ రోజుకు రోజుకు మహిళల పై దాడులు అత్యాచారాలు పెరుగుతున్నా యన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ స్త్రీల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశానికే సిగ్గుచేటని అన్నారు. అక్కడ బిజెపి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని, మణిపూ ర్‌లో శాంతిని పునరుద్ధరించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐద్వా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా కారం రజిత, ప్రధాన కార్యదర్శిగా బచ్చలి సౌమ్య కోశాధికారిగా కొయ్యడ లక్ష్మి ఉపాధ్యక్షులుగా సాధనపెల్లి దేవమణి, ఆర్ నిలాదేవి, పేదం రమాదేవి, సహాయ కార్యదర్శులుగా కందుల రాజేశ్వరి, గాదె స్వరూప, మద్దె సుహాసిని, కమిటీ సభ్యులుగా బొగ్గుల దీపిక, ధనిశెట్టి శ్రీలత, జిమ్మ జ్యోతి, నిర్మల, కోటేశ్వరి, సీత ఎన్నికయ్యారు.

ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన సదస్సు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టాటా సామాజిక సేవా ప్రాజెక్ట్‌లో భాగంగా కేర్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కిశోర బాలికల ఆరోగ్య సంరక్షణ అవగాహన సదస్సు జరిగింది. విద్యార్థులకు నాలుగు ప్రాథమిక ఆరోగ్య సూత్రాలను వివరించారు. పోషకాహారం,నులి పురుగుల నివారణ,పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. మనం తీసుకునే జాగ్రత్తల పైనే ఆరోగ్యం ఆధారపడి వుంటుందని ప్రధానోపాధ్యాయులు కుంజా రాజేశ్వర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ ఇండియా ప్రతినిధులు సాయిప్రియ, రూప్‌సింగ్ ఉపాధ్యాయులు మల్లయ్య, రమేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఆటంకం కలగొద్దు : సిడిఎన్ జీఎం సురేష్



నవతెలంగాణ- కోల్ బెల్ట్

భారీ వర్షాల దృష్ట్యా బొగ్గు ఉత్పత్తికి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలగకుండా వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనాలని సిడిఎన్ జీఎం సురేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా అనే అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. వర్షాలు దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు చేసి ప్రమాద రహిత ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఏజీఎం లు జోతి, రామలింగం, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ ఎన్వి రావు, కవీంద్ర డిజీఎం(క్వాలిటీ), కేటికే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రైతుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగెడు వార్డులో 2021-22 అకాల వర్షాలతో దెబ్బతిన్న 274 మంది రైతులకు 6 లక్షల 85వేల 854 రూపాయల విలువగల పంటనష్ట పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడ విని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు రైతులకు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం జంగెడు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వర్షపు నీరు చేరడంతో తాత్కాలిక పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. అనంతరం జంగెడు కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను కలిసి పాటశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో నీటి సమస్య ఉందని తెలుపగ వెంటనే సింగరేణి ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి, పరిష్కరించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున భోజనాన్ని, కూరగాయలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సెగ్గం వెంకట రాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్, కౌన్సిలర్లు దార పులమ్మ, ఆకుదారి మమత, బానోతు రజిత,మంగలంపల్లి తిరుపతి , పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ , ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్టీ బాయ్స్ హాస్టల్‌కు సొంత భవనం కేటాయించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఎస్టీ బాయ్స్ హాస్టల్ కు సొంత భవనాన్ని కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్టి బాయ్స్ కళాశాల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పది సంవత్సరాల నుండి ఎస్టీ కళాశాల హాస్టల్ అద్దె భవనాలలో కొనసాగడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ కళాశాల హాస్టల్‌ను పర్యటించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ సాయి, విజయ్,నవీన్,రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-టేకుమట్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు పే స్కేల్, క్రమబద్ధీకరణ చేసినందుకు కతజ్ఞతగా మండలంలోని వీఆర్ఏలు అందరు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలోని 20 వేల పై చిలుకు వీఆర్ఏల కుటుంబాలలో వెలుగును నింపిన సీఎంకేసీఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు బాబు, రవీందర్, స్వామి, సురేష్, అప్సర, రజిత, కిరణ్ మై, పద్మ, జితేందర్,సందీప్, పైడి, రమేష్, రాజు,వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలకు శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 2వ ఎస్ఎస్ఆర్-2023పై మహాదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన 60మంది బీఎల్ఓలు, సూపర్వైజర్లకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్లు మాధవి, స్రవంతి ఆధ్వర్యంలో అసెంబ్లీ శిక్షకులు సంపత్ రావు, హరి ప్రసాద్, శ్రీనివాస్, రాజేశ్వర్, శ్రీధర్ రావు పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ డిప్యూటీ తాసిల్దార్ క్రిష్ణ, మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సౌభాగ్యవతి, గిర్దావర్‌లు అంకూస్, జగన్ మోహన్, పలిమెల మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ రాజయ్య, గిర్దావర్ రాజ శేఖర్, ఎలెక్షన్ ఆపరేటర్ సాయి కిశోర్ పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితు రాలు లక్ష్మి కుటుంబానికి రూ.25వేల చెక్కును మంగళవారం ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని లక్ష్మికి సూచించారు. ఐటీడీఏ పీవో అంకిత్ కూడా నిరాశ్రయులైన లక్ష్మికి ప్రభుత్వ నిధుల ద్వారా ఈ చెక్కును అందిస్తున్నట్లు తెలిపారు. ఎల్లవేళలా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి,బ తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ సాజిదా బేగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్, ప్రధాన కార్యదర్శి లకావత్ నర్సింహా నాయక్, కర్లపల్లి,లక్ష్మీపురం గ్రామాకమిటి అధ్యక్షులు జెల్లల కుమార్, వజ్జ నరేందర్, వార్డ్ మెంబర్ మల్లేష్, నాయకులు చల్ల ప్రసాద్, రాములు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలపై దూసుకెళ్లిన లారీ

గొర్రెపోతు మత్యువాత, మరో ఏడింటికి గాయాలు

నవతెలంగాణ-మహదేవపూర్

గొర్రెలు, మేకలపై లారీ దూసుకెళ్లడంతో గొర్రె మృత్యువాత పడడటంతో పాటు ఏడే మూగజీవాలకు గాయాలైన ఘటన మహాదేవపూర్ మండలం కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే....మండల కేంద్రానికి చెందిన సల్వాల సంపతి, సమ్మయ్యలకు చెందిన గొర్రెలు, మేకలు మహాదేవపూర్ సమీపంలో నర్సరీ మూలమలుపు వద్ద రోడ్డు దాటుండగా ఒక్కసారిగా వాటిపై నుంచి లారీ దూసుకెళ్లింద. దీంతో గొర్రెపోతు అక్కడికక్కడ చనిపోగా, మిగతాఏడు మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. గొర్రెల కాపరి సంపత్ ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.

డబుల్ ఇంజన్ సర్కార్ గద్దె దిగాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

మణిపూర్ లో అల్లర్లను అరికట్టలేని డబల్ ఇంజన్ సర్కారు గద్దె దిగిపోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌తో కలిసి వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ మే 3న ఇద్దరు మహిళలని వివస్త్రలను చేసి ఊరేగించి సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఈ ఘటన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న మణిపూర్ ముఖ్యమంత్రి బైరన్సింగ్, దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం అన్యాయమన్నారు. భారతదేశ హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన చేసిన వెంటనే దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఇప్పటివరకు మణిపూర్‌లో శాంతి నెలకొల్పకపోవడం డబల్ ఇంజన్ వైఫల్యం కనిపిస్తుందన్నారు. ఆదివాసి తెగలకు చెందిన నాగాలు కుక్కిలకు 370 సి ఆర్టికల్ వర్తిస్తుందన్నారు. నాగాలు ,కుక్కిలో కొండ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలు గిరిజనుల భూములు గిరిజనేతరులు కొనరాదని చట్టం చెప్తుందన్నారు. గిరిజనుల భూములను లాక్కునేందుకు మేటిలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించి వారి భూములను మేటీలకు ఇప్పించాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. తద్వారా కార్పొరేట్ శక్తులకు అత్యంత విలువైన మణిరత్నం లాంటి భూముల్ని అప్పగించడానికి కార్పొరేటర్ శక్తులతో బిజెపి కుదిరించుకున్న ఒప్పంద ఫలితమే అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న దాడులు అనేకమందిపై దాడులు జరిపి వందలాది అమాయక గిరిజనులను,మహిళలని చూడకుండా పసిపిల్లలను చూడకుండా



బిజెపి సర్కారు పొట్టన పెట్టుకుందన్నారు. ఘటనకు కారణమైన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్ ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనకు భారత ప్రజలు, కవులు కళాకారులు, మేధావులు, విద్యార్థులు సకల జనులు నాగా, కుక్కి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. మణపూర్ లో శాంతి నెల కొలిపేవరకు వామపక్షాల ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలెం రాజేందర్, జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య ,ఏ శ్రీకాంత్, ప్రీతి, గుర్రం దేవేందర్, మల్లయ్య ,వి లక్ష్మి ,శాంతి కుమార్ ,రమేష్ ,శేఖర్, రవికుమార్, మహేందర్, నరసన్న ,కోమల, రజిత, రాజేశ్వరి, సుజాత,సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్, ప్రవీణ్, జోసఫ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరం పీడితులపై వైద్యులు, సిబ్బంది దష్టి పెట్టాలని డీఎంహెచ్ఓ అప్పయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం సబ్ సెంటర్‌ను డీఎంహెచ్ఓ అప్పయ్య తనిఖీ చేసి రోగులతో మాట్లాడారు. జిల్లాలో జ్వరం పీడితులను గుర్తించడానికి ఇంటింటా సర్వేలు చేపట్టడం జరుగుతుందన్నారు. మంగళవారం ఏటూరునాగారం, వెంకటాపురం(కె) ఎదిరలో ఆరోగ్య మహిళా క్లినిక్ నడుస్తుందని, విశేషన స్పందన వస్తుందన్నారు. మహిళలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలను పాటిస్తేనే ఆ కుటుంబం బాగుంటుందన్నారు. ప్రస్తుతం సీజనల్‌లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, వాతావరణం మార్పుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను గుర్తించి వెంటనే చికిత్సలు పొందాలని కోరారు. అనంతరం ఆకులవారిఘనపురం సబ్‌సెంటర్‌ను డీపీఓ సలిత ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సబ్ సెంటర్‌లో ఎలాంటి పరీక్షలు, చికిత్సలపై ఆరా తీశారు. వైద్యురాలు సుమలత, డాక్టర్ మౌనిక, సీహెచ్ఓ శారద, హెల్త్ సూపర్‌వైజర్ కమల, ఎన్‌సీడీ స్టాఫ్ నర్సు శ్రీలత, ఎల్‌టీ శ్రీనివాస్, ఏఎన్ఎంలు గీత, సుగుణావతి, ఆశ కార్యకర్తలు కాళిక, అరుణ, సరిత పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ శ్రీకాంత్

ములుగు :

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని గుర్రంపేటలో మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 62 మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. అవసరమైన 26 మందికి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, షుగర్ తదితర రక్త పరీక్షలను చేశారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. దోమలు దరిచేరకుండా దోమ తెరలు వాడాలని తెలిపారు. చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుప్రతికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని కోరారు. డాక్టర్ అనిత, డాక్టర్ లోకప్రియ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, ఏఎన్ఎం సులోచన, ఆశ వర్కర్లు నక్క సంధ్య,కోమల,అనిత తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ వైద్యాధికారి సుకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ పోచంపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 63 మందిని పరీక్షించిచారు. ఇద్దరూ జ్వర పీడితులు, ఆరుగురు బిపి పేషెంట్లు ఒకరు మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జలుబు, దగ్గు, తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. డాక్టర్ ఏ అనుష, ఏఎన్ఎం కాలిక, హెల్త్‌అసిస్టెంట్‌లు జంపయ్య, కష్ణయ్య, ఆశ కార్యకర్త శ్రీమతి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

టేకుమట్ల : మండలంలోని వెలిశాల ప్రాథమిక వైద్యాధికారి ఆశాజ్యోతి ఆదేశాల మేరకు మంగళవారం పెద్దంపల్లి గ్రామంలో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 52 మందికి చికిత్స చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇద్దరికి రక్తనమూనా సేకరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సర్పంచ్ వసంత సారయ్య, ఉప సర్పంచ్ దాసరి కుమారస్వామి, హెల్త్ అసిస్టెంట్ కష్ణారెడ్డి, ఏఎన్ఎం సంగత, ఆశా కార్యకర్త సరిత, తదితరులు పాల్గొన్నారు.

తోగ్గూడెంలో వైద్య శిబిరం

మంగపేట : మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తోగ్గూడెం గొత్తికోయ గుంపులో బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి కారం నిఖిల్ తెలిపారు. సుమారు 45 మంది జ్వర పీడితులకు, గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య సూచనలు చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, హెల్త్ అసిస్టెంట్ పోదెం రవి, ఏఎన్ఎం సీతారామమ్మ, ఆశ కార్యకర్తలు రాణి, పూలమ్మ పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-మహదేవపూర్

కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీఎస్పీ మంథని నియోకవర్గ ఇన్‌చార్జి కందుగుల రాజన్న కోరారు. బీఎస్పీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ మహమద్ అమీన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. మండలంలో చాలా మంది రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ఐదు



సంవత్సరాలుగా పెళ్లిళ్ల అయినప్పటికీ రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వారికి రేషన్ కార్డులు మంజూరు చేయకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్ పూర్ గ్రామ అధ్యక్షులు షేక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి బిక్షపతి పాల్గొన్నారు.

తీరుమారలే !

ఏఈఓకి రైతులతో సంబంధమే లేదు

అంగన్‌వాడీ కేంద్రాల్లో నియామకాలు ఎప్పుడు ?

మండల పరిషత్ సమావేశంలో అధికారులపై ప్రజాప్రతినిధుల అసహనం

నవతెలంగాణ-వెంకటాపురం

ఎన్ని సమావేశాల్లో అధికారులను నిలదీసినా.. వారి తీరులో మాత్రం మార్పులేదు. మండల పరిషత్ సమావేశాలకు హాజరు కారు. వచ్చిన ద్వితీయ శ్రేణి అధికారులు వారి వద్దమండలానికి సంబంధించి పూర్తి ప్రగతి నివేదికలు ఉండవు. ఇక మండల పరిషత్ సమావేశాలు ఎందుకు అంటూ అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరం లో ఎంపీపీ చెరుకూరి సతీష్ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఉదయం 11 గంటలకు సమావేశం జరగాల్సి ఉన్న సంబంధిత శాఖల అధికారులు మధ్యాహ్నం వరకు రాకపోవడంతో 12 గంటలకు సమావేశాన్ని హాజరైన అధికారులతో నిర్వహించే ప్రయత్నం చేశారు. గత సమావేశానికి ఈ అధికారులు హాజరు కాకా పోవడం తో సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశానికి సైతం అన్ని శాఖల అధికారులు ఏరి ? హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని తీర్మాణం చేయాలని ప్రజాప్రతినిధులు పట్టు బట్టారు. మండలంలో రైతుబంధు,రైతు భీమా లకోరకు పోడు రైతులు ఎప్పటి వరకు దరఖాస్తులు చేసుకోవాలో రైతులకు అవగాహన కల్పించడంలో ఏఈఓలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని వ్యవసాయ అధికారి నరసింహరావును బర్లగూడెం సర్పంచ్ నరసింహమూర్తి నిలదీశారు. మండలంలోని రైతులతో వ్యవసాయ అధికరులతో సంబంధం లేనట్లు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి దరఖాస్తులు చేరుకునే సమయం లో పంచాయితీల్లోని రైతులతో రైతు వేదికల వద్ద తప్పకుండా సమావేశం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సబ్సిడీ వ్యవసాయ



పరికరాలు ఎమన్నా వస్తున్నాయా అని రామచంద్రపురం సర్పంచ్ అట్టాం సత్యనారాయణ అడిగారు. ప్రభుత్వం నుండి వ్యవసాయ యంత్రాలు ఏమి రావడం లేదని వ్యవసాయ అధికారి తెలపడంతో మండలంలో ని రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాల సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందజేశరా అన్నారు. మండలంలో అంగన్వాడీ పోస్టులు ఎన్ని కాళీ గా ఉన్నాయి. వాటి పూర్తికొరకు నోటిఫికేషన్ ఇచ్చారా అంటూ సీడీపీఓ ను సర్పంచ్ నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ లు సీడీపీఓ ను అడిగితే లుసుకున్నారు. అంగన్‌వాడీబ కార్యకర్తలు 6,మినీ అంగన్వాడీ లు 7,ఆయాలు 7 ఖాళీ గా ఉన్నాయి.పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి నట్లు తెలిపారు. మండలంలో ఆశాలు, ఏఎన్ఎంలు పర్యటన సందర్భంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సర్పంచ్ సారయ్య, వైద్యాధికారి భవ్యశ్రీ దష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆమె తప్పకుండా వారి సహాయం తీసుకుంటామని వివరించారు. అనంతరం మండలంలో ని సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ పాయం రమణ, తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ బాబు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తీర్మానం చేయాలి

మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశం సమయంలో పంచాయితీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించారు.పంచాయితీ కార్మికుల సమస్యలు తీర్మానం చేయాలంటూ నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు కట్ల చారి, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.



ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలగాణ - ములుగు

ములుగు మండలంలోని సర్వా పూర్ జగ్గన్న గూడెం మధ్యలో ఉన్న బొగ్గుల వాగు ఉధృతిని, దేవగిరిపట్నం రోడ్డును కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉండే నివాసాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నది తీరా గ్రామాల్లో పెద్దలు వారి పిల్లలను నదులలోకి, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని అన్నారు. వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని అన్నారు. భారీ వర్షాల దష్ట్యా జిల్లాలో ఉన్న వివిధ డిపార్మెంట్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు వంకలన్నీ ఉధతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని అన్నారు. రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓం ప్రకాష్,మాజీ సహకార సంఘం చైర్మన్ కునూరి అశోక్ గౌడ్,స్థానిక సర్పంచ్ దగట్ల జయమ్మ రఘు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నునేటి శ్యామ్,నాయకులు పల్లె జయ పాల్ రెడ్డి, మూసిన పెల్లి కుమార్ గౌడ్, గందే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ -తాడ్వాయి



గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికుల న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరించాలని, కనీస వేతనంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కురెందుల సమ్మక్క డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ముందు పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి ఆమె మాట్లాడారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. చాలీచాలని జీవితాలతోనే జీవనాన్ని కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. విధి నిర్వహణలో పంచాయతీ కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుండారపు నిర్మల, సరిత, రమా, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన మెస్ చార్జీలు విడుదల చేయాలి

నవతెలంగాణ - కాటారం



పెరిగిన మెస్ చార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరన్, కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర మంగళవారం కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు రాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రూ.33తో మూడు పూటల భోజనం ఎలా పెడతారని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని చెప్పి విస్మరించారన్నారు. నూతన గురుకులాలకు పక్కా భవానాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్నూరి రాజు, మహదేవపూర్ మండల అధ్యక్షులు గుమాస నరేష్ , కాటారం మండల నాయకులు గజ్జల కార్తీక్, గంగారం గ్రామ కమిటీ నాయకులు సాయి చరణ్, తరుణ్, విజయ్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వెలికి తీసేందుకే విద్యార్థి పోరు గర్జన

వెంకటాపురం : వసతిగహల్లో నెలకొన్న సమస్యలను వెలికి తీసేందుకు విద్యార్థి పోరు గర్జన జీప్ జాత చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్ తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఈ జాతా 4వరోజు మండల కేంద్రం చేరుకుంది. మండల కేంద్రంలోని అలుబాక ఎస్టీ హాస్టల్ ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. వసతిగహంలో మరుగుదొడ్లు సక్రమంగా లేవన్నారు. ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పుస్తకాలు ఉండాల్సిన చోట మద్యం బాటిల్ దర్శనమివ్వడమేంటని మండిపడ్డారు. వార్డెన్ చర్యలు తీసుకోవాలని, లేదంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండలం నాయకులు మిచా గణేశ్, జిల్లా కమిటి సభ్యులు పూనెం పవన్, శివ కుమార్, మురళి పాల్గొన్నారు.

ఆగస్టు 2వ వారంలో మాదిగల విశ్వరూప మహాసభ

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

హైదరాబాద్ నగరంలో ఆగస్టు 2వ వారంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో జరిగిన కార్యకర్తల సమావేశంలో విజయ్ మాట్లాడుతూ. ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు అంశంపై కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతాం అని చెప్పి నేటికి పట్టించుకోవట్లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చిన వర్గీకరణ పై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద సురేష్, దినేష్, నోముల సంతోష్, కళ్ళే పెల్లి కుమార్, శేఖర్, మహేష్, ప్రేమ్ బచ్చల శ్రీనివాస్, శివ, అరుణ్ చిలివేరి రమేష్ సన్నీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ ఏవీ రంగనాథ్‌ను కలిసిన వర్టికల్ ఏసీపీ జనార్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



వర్టికల్ ఏసీపీగా జనార్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలి పారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు విధుల పట్ల బాధ్య తాయుతంగా పనిచేసి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ రంగనాథ్ సూచించారు.

క్వాలిటీ కంట్రోల్ అధికారుల తనిఖీ

నవతెలంగాణ- శాయంపేట



మండలంలోని జోగంపల్లి-శాయంపేట గ్రామాల మధ్య ఇటీవల వేసిన బీటీ రోడ్డును మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధి కారులు తనిఖీలు చేశారు. క్వాలిటీ కంట్రోల్ ఆర్అండ్‌బి డీఈ గణేష్ నేతత్వంలో ఏఈలు రోడ్డు నాణ్యతపై తనిఖీలు చేపట్టారు. మైలారం, జోగంపల్లి గ్రామాల మధ్య కల్వర్టు నిర్మాణం వద్ద తనిఖీలు చేస్తుండగా రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కల్వర్టు పొడుగు తగ్గించారని, కల్వర్టు నిర్మాణంలో ఐరన్ సలాకులు లేకుండా నిర్మాణం చేశారని, కల్వర్టు వద్ద ఉండే పైపులను తీసివేసి తక్కువ సైజులో ఉన్న పైపులు వేశారని, నాణ్యత లోపంతో నిర్మాణం చేపట్టారని, భారీగా వరద నీరు వస్తే కల్వర్టు కు ప్రమాదం ఉంటుందని మైలారం గ్రామ రైతులు మస్కే లక్ష్మణ్, భాస్కర్‌లు డీఈ దృష్టికి తీసుకెళ్లారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదికను అందజేస్తామని డీఈ గణేష్ తెలిపారు.

అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదు

మున్సిపల్ కమిషనర్ గొడిసెల రవీందర్

నవతెలంగాణ-వర్ధన్నపేట

రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు ఎవరూ అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గొడిసెల రవీందర్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన ద్వారా విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ శాఖ వారి సమాచారం ప్రకారం రానున్న మరికొన్ని గంటలు అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నందున వర్షాల సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలకు దూరంగా ఉండాలన్నారు. భారీగా ప్రవహిస్తున్న కాలువలను, కల్వర్టులను దాటవద్దన్నారు.చెట్ల కింద, పాత గోడల పక్కన ఉండకూడదని సూచించారు. చిన్నపిల్లలను మ్యాన్ హోల్స్ దగ్గరకు రాకుండా చూసుకోలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదన్నారు. లోతట్టు ప్రాంతాల్లో గాని, నాలాలలో గాని నీరు నిలిచినచో, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి , ఎలాంటి అత్యవసర సేవలకు పురపాలక కార్యాలయం నందు ఈక్రింది తెలిపిన అధికారులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని ఇవ్వగలరని కోరారు.వి.కుమారస్వామి 9392031476 (బిల్ కలెక్టర్), టీ.వి జయ్‌కుమార్9063148490 (బిల్‌కలెక్టర్), 3.జి.కుమార్ 7731980742(బిల్ కలెక్టర్), ఎం.అరవింద్ 9989569097(బిల్ కలెక్టర్), ఇ.సంతోష్ (సిస్టమ్ మేనేజర్), సెల్ నెం: 8985643453, జి.శ్రవణ్ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్), సెల్ నెం 9701681901, జి.రవీందర్ (కమీషనర్),సెల్‌నెం:8919612640, కమీషనర్ సంఘం వర్ధన్నపేట లు అందుబాటులో ఉండి ప్రజలకు ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారని కమిషనర్ తెలిపారు.

ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

డీపీవో ఆశాలత



నవతెలంగాణ-శాయంపేట

18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేయాలని భూపాలపల్లి జయశంకర్ జిల్లా డిపిఓ, ఎన్నికల సూపర్‌వైజర్ ఆశాలత అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో మంగళవారం రెండవ స్పెషల్ రివిజన్-2023పై బూత్‌స్థాయి అధికారులకు, బూత్‌స్థాయి అధికారుల సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతుల కార్యక్రమం తహసిల్దార్ చలమల్ల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపిఓ ఆశాలత పాల్గొని మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో బిఎల్‌వోల పాత్ర, నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరించారు. అక్టోబర్ 1, 2023 వరకు 18 ఏళ్లు పూర్తయిన వారిని గుర్తించి ఫారం-6 ద్వారా ఓటర్‌గా నమోదు చేయాలని సూచించారు. మరణించిన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించాలని, తప్పులను సవరించాలని, ఫారం-7, ఫారం-8ల గురించి వివరించారు. ఈ ఏడాది చివరి నెలలో ఎన్నికలు రాబోతున్నాయని, సమగ్రమైన ఓటర్ల జాబితా తయారీలో బిఎల్‌వోలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భద్రునాయక్, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

గతిశక్తి ప్రాజెక్టు మేనేజర్ సుబ్రహ్మణ్యంకు సన్మానం



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ రైల్వే జాక్ అధ్వర్యంలో సౌత్ సెంట్రల్ ర్కెల్వే సికింద్రాబాద్ డివిజనల్ గతిశక్తి ప్రాజెక్టు మానేజర్ సుబ్రహ్మణ్యంను తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం సికింద్రాబాద్ డివిజన్ ఏడిఆర్‌ఎంగా ఉన్న సమయం లో కాజీపేట జంక్షన్ కు ఎస్సీ రైల్వే, ఓబిసి అసోసియేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం కొరకు ఆనాటి డిఆర్‌ఎంతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేరోజు తెలంగాణ రైల్వే జాక్ బందం వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్ కొరకు స్థలాన్ని కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని కారణాలను తెలుసుకోవడానికి అనాటి హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతుని కలిసి వివరాలు అడుగగా వారు 150 ఎకరాల భూమి సేకరించామని మరొక 10 ఎకరాల భూమి సేకరణ కొరకు కాస్త సమయం పడుతుందని, రైల్వే అధికారులకు అట్టి భూమిని రైల్వే శాఖకు మ్యుటేషన్ చేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని తెలపడంతో, జాక్ కమిటీ సభ్యులు కాజీపేటలో పలుకార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన డిఆర్‌ఎంను కలెక్టర్ కార్యాలయానికి తీసుకువెళ్లడం జరిగిందని వెంటనే కలెక్టర్ ఒక గంటలో 150 ఎకరాల భూమిని మ్యూటేషన్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. రైల్వే పర్సనల్ ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఏడిఆర్‌ఎం సుబ్రహ్మణ్యం కృషితో రైల్వే పరిశ్రమ ఏర్పాటుకు భూమి పూజ గత కొద్ది రోజుల క్రితం జరిగిందన్నారు. కాజీపేట రైల్వే పరిశ్రమల ఏర్పాటు విషయంలో సహకరించిన ఆయనను సత్కరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కోంద్ర నర్సింగారావు, కోకన్వీనర్ లక్ష్మీనారాయణ, సభ్యులు వెంకటేష్, కరుణాకరాచారి, గౌస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ ర్యాంకర్లకు సత్కారం



నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ పూర్వ విద్యార్థులు సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిట్ ఆవరణలో ర్యాంకర్లకు మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిట్ వరంగల్ డైరెక్టర్ బిధ్యాధర్‌సుబుది హాజరై ర్యాంకర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిట్ వరంగల్ నందు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు 2022 సివిల్ సర్వీసెస్ ఫలితాలలో ఆల్ ఇండియా లెవెల్ ర్యాంకులు సాధించినందుకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. 2010,14 బయోటెక్ విద్యార్థి ఆవుల సాయి కృష్ణ ఆల్ ఇండియా 94 వ ర్యాంకు, 2016,18 ఇంటెక్స్ సీఎస్సీ అచ్యుత్ అశోక్ 190, 2012,16 బిటెక్ ఈఈఈ ఎప్పలపల్లి సుస్మిత 384, 2011,15 బీటెక్ ఈసీఈ సమీర్ రాజా 464,2015, 19 బీటెక్ సిఎస్సి మనోజ్ 559, 2014,18 సివిల్ ఘుగేఅనురాగ్ పంజాబ్రావ్ 624, 2016,20, సివిల్ తుమ్మల సాయి కృష్ణారెడ్డి 640, 2014,18 సిఎస్సి అభిజయ్ పగారే 844 ఆల్ ఇండియా లెవె ల్‌లో నిట్ పూర్వ విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు. వారు భవిష్యత్తులో నిట్ వరంగల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్య క్రమంలో ప్రొఫెసర్ డి.రామశేషు, చంద్రగిరి శ్రీనివాస్, ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా తదితరులు పాల్గొన్నారు.

చెత్త కుప్పల ఒడి నుంచి.. చదువులమ్మ గుడికి..

బాల్యం పనిలో కాదు బడిలో గడవాలి

ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హన్మకొండ



పెన్ను, పుస్తకం పట్టాల్సిన చేతులు చెత్తను ఏరవద్దని, బడిలో గడవాల్సిన బాల్యం చెత్త కుప్పల వద్దకు చేరవద్దని, ఆట పాటలతో ఆనందంగా గడవాల్సిన బాల్యం ఆగం కావద్దని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలో బాల కార్మికులుగా చెత్త సేకరిస్తున్న 11 మంది పిల్లలను ఆయన ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చేర్పించారు. ఈసందర్భంగా మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆబాల కార్మికులకు పుస్తకాలు అందజేశారు. బాల కార్మికుల తల్లిదండ్రులకు, ఆవిద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆబాల కార్మికుల తల్లిదండ్రులను ఒప్పించి వారిని గురుకులాల్లో చేర్పించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కేజీ టూ పీజీ ఉచిత విద్య తెలంగాణలో అందుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గురుకులాలను, చదువు చెప్పించే ఆర్థిక స్తోమత లేని కుటుంబాలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల బాల్యం ఖచ్చితంగా బడిలోనే గడవాలని పనిలో కాదనన్నారు. అనంతరం పిల్లలు వారి తల్లదండ్రులతో కలిసి భోజనం చేశారు తానే స్వయంగా వారికి వడ్డించారు. వీధి బాలలను గుర్తించి వారిని బడిలో చేర్పించడంలో సహకరించిన లక్ష్మీ అనే మహిళను ప్రభుత్వ చీఫ్ విప్ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో మైనారిటీ శాఖ ఈడి శ్రీనివాస్, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాశిబుగ్గ

లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల పరిధిలోని ఎస్ఆర్ నగర్‌లోని లోతట్టు ప్రాంతాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్యలు పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ అప్రమతంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి ఎర్రబెల్లి చీఫ్‌విప్

నవతెలంగాణ-హన్మకొండ



హన్మకొండ నగర పరిధిలో నీట మునిగిన ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలులు, కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్, బల్దియా కమీషనర్ తదితరులు మంగళవారం క్షేత్రస్థాయిలో స్వయంగా వెళ్లి పరిశీలించారు. నీట మునిగిన ప్రాంతాలను చూశారు. బాధితులతో మాట్లాడారు. వాళ్ళని ఓదార్చారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను అదేశించారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల పలు ప్రాంతాలు జలమయ్యాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వసతి సౌకర్యం, భోజన సదుపాయం కల్పించడం జరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నగరంలో జలమయమైన ప్రాంతాలలో నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య, నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్, కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషాలు పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా చిన్న వడ్డేపల్లిచెరువు, గరీబ్‌నగర్, మధురా నగర్, ఎస్ఆర్‌నగర్, నాగేంద్ర నగర్, కీర్తి బార్ ఏరియా, డికేనగర్, శాంతినగర్, బొంది వాగు నాలా, మైసయ్యనగర్ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రస్తుత స్థితిగతులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, తూర్పాటి సులోచన సారయ్య, గుండేటి నరేందర్‌కుమార్, ఓని స్వర్ణలతభాస్కర్, పోశాల పద్మస్వామి, సిద్ధం రాజు, సోమిషెట్టి ప్రవీణ్, మరుపల్ల రవి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పరీక్షకు అనుమతి నిరాకరణ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్తంభించిన రవాణా వ్యవస్థ

భారీ వర్షాలు, వరదలతో ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు

అనుమతి ఇవ్వకపోవడంతో వెనుదిరిగిన వైనం

నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్రవ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు ప్రభుత్వం మంగళవారం అర్హత పరీక్ష నిర్వహించింది. భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అధికారులు అనుమతి నిరాకరించారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని గోపాలస్వామి టెంపుల్ సమీపంలోని వశిష్ట టెక్నాలజీ ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రానికి పలువురు అభ్యర్థులు ఆలస్యంగా చేరుకున్నారు. వీరిని అధికారులు గేటు బయట నిలిపివేశారు. దీంతో ఏం చేసేది లేక అభ్యర్థులు నిరాశతో వెనుతిరిగారు. దాదాపుగా భారీ వర్షాల కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాల్లో ఇలాంటి సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయి. గత మూడు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఖమ్మం-వరంగల్ రహదారి, తొర్రూరు- నర్సంపేట, ఐనవోలు మీదుగా వచ్చే వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన కారణంగా ఆప్రాంతాల వైపు నుండి వచ్చే చాలామంది అభ్యర్థులు పరీక్ష సమయానికి చేరుకోకపోవడంతో పరీక్ష కేంద్రం నిర్వాహకులు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించలేదు. దీంతో రెండు సంవత్సరాలుగా కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమైన అభ్యర్థులు పరీక్ష కేంద్రం బయట కన్నీరుమున్నీరయ్యారు.

ఎంత రిక్వెస్ట్ చేసినా అనుమతించలేదు



నేను పీజీ, బీఈడీ పూర్తి చేసి, గత రెండు సంవత్సరాలుగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాను. వరంగల్ జిల్లా కేంద్రంలోని వశిష్ట టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి భారీ వర్షం కారణంగా 12:36 నిమిషాలకు చేరుకున్నాను. అధికారులను ఎంత రిక్వెస్ట్ చేసినా పరీక్షకు అనుమతించ లేదు. జిల్లా కేంద్రంలో పలు పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను సైతం అనుమతించిన నిర్వాహకులు. పరిస్థితుల కారణంగా ఐదు నిమిషాలు లేటు అయిన తనలాంటి ఎంతో మంది అభ్యర్థులు పరీక్షకు లేటుగా వచ్చినందుకు అనుమతించపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, మాకు న్యాయం చేయాలని విలపిస్తూ పెద్దవంగర ప్రాంతానికి చెందిన చిన్నపాక జ్యోతి తెలియజేశారు. దీనిపై పరీక్ష కేంద్ర నిర్వాహకులను వివరణ కోరగా తమకు పైనుండి అందిన ఆదేశాల మేరకు అనుమతులు ఇవ్వలేదని తమ కేంద్రానికి మూడు సెశన్లలో పరీక్షలకు అభ్యర్థులు హాజరు కాగా 85శాతం అభ్యర్థుల హాజరు నమోదు అయిందని వర్షాల కారణంగా లేటు వచ్చిన వారికి అనుమతులు ఇవ్వవద్దని పైనుంచి చెప్పిన ఆదేశాల మేరకు ఎవరిని అనుమతించలేదని నిర్వాహకులు సమాధానం ఇవ్వడమే కాకుండా అడిగిన మీడియా ప్రతినిధులతో మీకెందుకు చెప్పాలని మీరు బయటికి వెళ్ళండని అనడం కొసమెరుపు.

వర్షాలతో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-కాజీపేట

భారీవర్షాలతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం కాజీపేట మండల కార్యదర్శి తొట్ల మల్లేశం అన్నారు. సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట మండలంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్న కాలనీలలో మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తొట్ల మల్లేశం మాట్లాడుతూ మెట్టుగుట్ట ప్రాంతంలోని ఎమ్ఎన్‌నగర్‌వాసులు కాలనీల్లో వరద నీరు బయటికి పోవడానికి డ్రైనేజీ వ్యవస్థ లేనందున నీరు ఇళ్ల మధ్యలో నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగి, పారిశుద్ధ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. రోడ్లు సరిగా లేక వరదకు మట్టి దారులు కొట్టుకుపోయి గుంతల మయంగా మారి, నడవడానికి ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు, న్యూశాయంపేటలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద వరద డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో నీరు నిలిచి రోడ్డుపైకి రావడంతో వాహ నదారులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఫాతిమానగర్ లోని సిద్ధార్థనగర్ బ్రిడ్జి నుండి సెయింట్ గాబ్రియల్ స్కూల్ ఫాతిమా, గర్ల్స్ హై స్కూల్, ఫాతిమా క్యాన్సర్ హాస్పిటల్ ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే మార్గం సరిగా లేకపోవడంతో మారిన దారి నుండి విద్యార్థులు వాహనదారులు ప్రయాణాలు సాగించాలని నరకప్రాయంగా మారిందన్నారు. కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫాతిమా నగర్ సైడ్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం గురించి నూతన రోడ్డు వేయాలని కోరడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమస్యలపై స్పందించకపోతే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని సీపీఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు జంపాల రమేష్, ఓరుగంటి సాంబయ్య, గడ్డం అశోక్, సంటి రవి, కస్తూరి రాజు, ఎల్లయ్య, ప్రమీల, సమ్మక్క, రాణిలు పాల్గొన్నారు.

రోడ్లు మొత్తం బురదమయం

ఇబ్బందులు పడుతున్న ఇంజనీర్స్ కాలనీ వాసులు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ 57వ డివిజన్‌లోని ప్రెసిడెంట్ హైస్కూల్ నుండి కేయూసీ 100ఫీట్ల రోడ్డు వరకు డక్ అండర్ డ్రైనేజీ పనులు పూర్తయి సంవత్సరం గడిచినా నేటి వరకు 80 ఫీట్ల రోడ్డు , అంబేద్కర్ భవన్‌రోడ్డు, నిర్మాణం చేపట్టకుండా కాంట్రాక్టర్, ఆర్‌అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. వాహనదారులు ఈఏరియాలో నివసిస్తున్న ఇంజనీర్స్ కాలనీవాసులు రోడ్డు అంతా బురద మయం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయకపోతే ఆర్‌అండ్‌బి ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని సీపీఎం 57 డివిజన్ కార్యదర్శి కూస రాజేష్ మంగళవారం రోజున హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇంజనీర్స్ కాలనీ శాఖ కార్యదర్శి కుక్కమూడి రవీందర్, వి.లింగమూర్తి, లత ,రమ ,తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ ఫుడ్ కార్పోరేషన్ బోర్డు మెంబర్‌గా సురెందర్‌గౌడ్ నియామకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



సెంట్రల్ ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు మెంబర్‌గా భీమారంకు చెందిన బూర సురెందర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు ఆపార్టీ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు బూర సురెందర్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

లయన్ అంటే ప్రజాసేవకుడు

పూర్వ మల్టీపుల్ చైర్‌పర్సన్ లయన్ గోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

లయన్ అంటే ప్రజా సేవకుడు అని కేయూ పూర్వ వైస్ ఛాన్సలర్, పూర్వ మల్టీపుల్ చైర్‌పర్సన్ లయన్ ఆచార్య వంగాల గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాస్‌రోడ్డులోని బాలాజీ గార్డెన్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి 17వ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లయన్ ఎలుకరాజు శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. క్లబ్ అధ్యక్షులుగా ఎలుకరాజు శ్రీకాంత్, క్లబ్ కార్యదర్శిగా ఇనుముల కృపాకర్, క్లబ్ కోశాధికారిగా నేదునూరి కుమారస్వామిలతో పాటు లయన్ ప్రతినిధులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా తాజాపూర్వ జిల్లా గవర్నర్, మల్టీపుల్ జాయింట్ సెక్రెటరీ లయన్ కన్న పరశురాములు, వంగాల గోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ లయన్స్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 14 లక్షల మంది సభ్యులతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి గత 16 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తనదైన శైలిలో మల్టీపుల్ స్థాయిలో జిల్లా స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. లయన్స్ సేవా సంస్థ ప్రకృతి వైపరీత్యాలకు ఇబ్బంది పడుతున్న పేదవారికి పూర్తిస్థాయిలో మౌలిక వసతులను సమకూర్చడంలో ముందుందన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా క్లబ్‌లకు పర్మినెంట్ ప్రాజెక్ట్‌లు అందిస్తుందని దీని ద్వారా క్లబ్‌లు సేవా కార్యక్రమాలు చేయడానికి విరివిగా సహాయపడుతుందన్నారు. ఈసంవత్సరం లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ చేంజింగ్ ద వరల్డ్ అనే నినాదంతో మనం మన సమాజాన్ని మార్పు చేయగలిగితే మన ప్రపంచంలో మార్పు తీసుకురాగలమని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో రెండవ ఉప జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, జిల్లా కార్యదర్శి వెంకటరమణారెడ్డి, జిల్లా కోశాధికారి వనం గోపాలరావు, జిల్లా అడ్మిన్ స్టేటర్ చంద్రగిరి ప్రసాద్, జిల్లా లీడర్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ దివి అజిత్‌కుమార్, రీజియన్ చైర్మన్ పద్మజారావు, జోన్ చైర్మన్ చెన్నూరు శ్రీనివాస్, పావుశెట్టి కిరణ్, గంగారపు రజినీకాంత్, తోట సంపత్, వలుస రాజేంద్రం, గోనెల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న అక్కాచెల్లెల్లు

రెండున్నరేళ్లలోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్

చిన్నారులను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ- శాయంపేట

రెండున్నర ఏళ్ల వయసులో బుడిబుడి అడుగులతో నడిచే ఆచిన్నారి పిట్ట కొంచెం కూత గణం అన్న సామెతలా 35 సెకండ్లలో రాష్ట్ర రాజధానుల పేర్లు చెబుతూ అందరినీ ఆశ్చర్యకితులను చేస్తుంది. తల్లిదండ్రుల శిక్షణతో ఇద్దరు చిన్నారులు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పులుమాటి దివ్య-ఓంకార్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురు సాగ్నిక ప్రస్తుతం శ్రీచైతన్య స్కూల్‌లో మూడవతరగతి చదువుతుండగా, చిన్న కూతురు నిశ్విక రెండున్నర ఏళ్ల వయసు ఉంది. సాగ్నిక గత ఏడాది ఆవర్తన పట్టికలో 118 మూలకాలను 30 సెకండ్లలో పూర్తిచేసి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, కలాం వరల్డ్‌రికార్డ్‌లు అందుకుంది. దేశంలోని రాష్ట్రాల రాజధానుల పేర్లు 20 సెకండ్లలో చెప్పడం ద్వారా వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, 60 సెకండ్లలో 38 అబ్రివేషన్స్ చెప్పడం ద్వారా ఎక్స్‌క్లూజివ్ వరల్డ్ రికార్డ్ సాధించి మొత్తంగా ఆరు రికార్డులను సొంతం చేసుకుంది. ఈఏడాది బ్రాంచెస్ ఆఫ్ స్టడీస్‌ని చెప్పడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకుంది. చిన్న కూతురు నిష్విక అక్కకు ఏమాత్రం తీసిపోకుండా రాష్ట్ర రాజధానులను 35 సెకన్లలో చెప్పడమే కాక, కూరగాయల పేర్లు, జంతువుల పేర్లు, కలర్స్, ఇండోర్ గేమ్స్, యాక్షన్స్ రైమ్స్ చెప్పడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సొంతం చేసుకుంది. తల్లి దివ్య ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్ పూర్తి చేయగా, తండ్రి ఓంకార్ ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. తల్లిదండ్రులు తమ ఇద్దరు పిల్లలకు ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడంతో చిన్నారులు అకుంఠిత దీక్షతో సాధన చేయడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డులు సొంతం చేసుకున్నారు. ఇద్దరు చిన్నారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన ఛాంబర్‌లో అభినందించి శాలువాతో సత్కరించారు. ఈచిన్నారులను ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి మరెన్నో రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. చిన్నారుల తలిదండ్రులను అభినందించారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో బ్లడ్ డోనేషన్ క్యాంపు

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా



గర్భిణీ స్త్రీలకు రక్తం అందుబాటులో ఉండే విధంగా అత్యవసర పరిస్థితుల్లో వారికి ఇవ్వడం కోసం హనుమకొండ జిల్లా స్వేరోస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రసూతి దావఖానాలో మంగళవారంబ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేసి 20 మందితో రక్తదానం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ప్రసూతి దావఖాన బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ మంజులలు హాజరయ్యారు. విశిష్ట అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పుల్ల కిషన్ హాజరై మాట్లాడుతూ ప్రతీ రోజు ఎదో ఒకరకంగా రక్త హీనత కారణం తో చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలను కోల్పోతున్నాం కాబట్టి రాబోవు రోజుల్లో ఇలాంటి సమస్యలు ఎదుర్కోకుండా వీటిని నిర్మూలించడంలో భాగంగానే స్వేరోస్ నెట్‌వర్క్ వారికి అండగా నిలబడడం కోసం రక్తదాన శిబిరాన్ని ప్రసూతి దావఖానాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రటరీ మంద మనోజ్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా నాయకులు మారపల్లి మనోజ్ ఎల్తూరి సాయికుమార్, ఫిట్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కోగీల కిరణ్, రక్త దాతలు శనిగరపు సాజన్, మనోజ్, మనీష్, వేణు, కొంగర నరసింహ, కిరణ్, గరిక అశోక్, తెళ్లూరి సురేష్, రాజేంద్ర ప్రసాద్, రంజిత్, నితిన్, యాసంసాయికుమార్, రామ్‌చరణ్, చరణ్, అరికిల్ల రఘుపతి, శ్రీను, ఎంపెల్లి అరవింద్, తిప్పనపల్లి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ పి.సరస్వతి



నవతెలంగాణ-తొర్రూరు

డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ పీ.సరస్వతి అన్నారు. మంగళవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు కాలనీల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. 14వవార్డులో నిల్వ ఉన్న నీటిని సిబ్బందిచే నాలాలకు మరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్ అరికట్టడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటి ముందు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు కాలువలలో థీమో ఫాస్, ఫాగింగ్ కూడా చేపిస్తున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీటిలో కలుషితం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వార్డ్ ఆఫీసర్ రాంబాయి, జవాన్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల పని వేళల మార్పు ఉపసంహరించాలి : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ఉదయం 9.00 బదులు 9.30 గంటలకు ప్రారంభించటం అశాస్త్రీయమని అభిప్రాయ పడుతున్నదనీ టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.మురళీకృష్ణ, షేక్ యాకూబ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్‌హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉంది. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పని వేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయటం విచారకరం. ఈ మార్పు కొద్దిమంది ఉపాధ్యాయులకు ఉపయోగపడవచ్చునేమో కానీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఏమాత్రం ఉపయోగం లేదు. ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపుతుంది. కనుక రాష్ట్ర విద్యా శాఖ పాఠశాలల పనివేళలల మార్పుపై అశాస్త్రీయంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు ఏ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు.

కార్మిక గర్జనను జయప్రదం చేయండి

ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆగస్టు 4నజరుగు ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపు నిచ్చారు. మంగళవారం కార్మిక గర్జన ప్రచారంలో భాగంగా తొర్రూరులోని కేజీబీవీ స్కూల్ నాన్ టీచింగ్ సిబ్బందితో ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ నాన్ టీచింగ్ సిబ్బంది శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి ఒక్కరికి వేతనాలు ఇస్తూ, పిఎఫ్ సౌకర్యం, ఈఎస్ఐ వసతి కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 600 కేజీబీవీ పాఠశాలలు, అండ్ కాలేజీల్లో నాన్ టీచింగ్ సిబ్బంది ఆగస్టు 4 హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి 9 సంవత్సరాలలో రెండు లక్షల అరవై వేల మంది కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ భహుళ జాతి సంస్థల లాభాల కోసం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను నాలుగింటిని తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధరావత్ విమల,నాగవాణి, విజయ లక్ష్మి, పద్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ


సీఎం కేసీఆర్ కతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ టేకుల సుశీల

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రైవేటు విద్యాసంస్థలను తలదన్నేలా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు,పౌష్టిక ఆహారం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో గురుకుల హాస్టల్లలో చదువుకునే విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వలక్ష్యమని,రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం రెండుసార్లు డైట్‌ఛార్జీలు పెంచడం హర్షణీయం అన్నారు. పెరిగిన డైట్ చార్జీలు జులై నెలనుండి అమలులోకి వస్తాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని వికలాంగులకు 4016 నెలవారీ పింఛను అందజేసి వారి జీవితాల్లో విశ్వాసాన్ని నింపుతుందని, దివ్యాంగులపింఛన్లు,డైట్ చార్జీలనుపెంచిన సీఎంకేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీల రేట్లు పెంచాలి

వ్యకాస జిల్లా అధ్యక్షులు మండ రాజన్న



నవతెలంగాణ-బయ్యారం

పెరిగిన నిత్య అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని, వారు ఏ కాలంలోనైనా పది నుంచి 12 గంటల వరకు పని చేస్తున్నారని, వారి రోజు కూలీ ఆరు వందల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని వేజెర్ల సైదులు రావ్ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం బల్లెం ఆనంద్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మండ రాజన్న పాల్గొని మాట్లాడుతూ కనీస వేత చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు కనుగుణంగా సామాజిక పరిస్థితులను బట్టి కనీస వేతనాలు చట్టాన్ని సవరించి వేతనాలు పెంచాలని చట్టం చెబుతుందని, కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్(బిఆర్ఎస్) ప్రభుత్వం ఎనిమిది ఏళ్లు గడుస్తున్న చట్టాన్ని సవరించి వేతనాలు పెంచలేదని గ్రామంలో మండలాలలో కూలీలు శ్రమదోపిడి గురవుతున్నారన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు తొడుసు యాదగిరి, విజయ, మోహ న్, మారయ్య, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


జీపీ కార్మికుల వినూత్న ప్రదర్శన



నవతెలంగాణ-లింగాలగణపురం

జీపీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె మంగళవారం 20వ రోజు చేరుకుంది. సమ్మెలో భాగంగా మూడు కోతుల ప్రదర్శన చేపట్టి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు యాకుబ్, సభ్యులు భిక్షపతి, మల్లేశం, యూసుబ్ మియా, రాంనర్సయ్య, ఆంజమ్మ, లక్ష్మీ, జయమ్మ నర్సింహులు పాల్గొన్నారు.

విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండలం బొమ్మకూరు రిజర్వాయర్‌ను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షించారు. మంగళ వారం భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం బొమ్మకూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారం గురించి కేంద్రం సూపర్వైజర్‌ను సిబ్బందిని అడిగి తెలుసుకుని అందిస్తున్న గ్రుడ్లు వివిధ సామాగ్రిని ఆయన పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రజిత, నర్మెంట,ఎంపీడీవో ఖాజా మోహినిద్దీన్, ఎంపివో అరవింద్, బొమ్మకుర్ సర్పంచి శంకర్ నాయక్ పాల్గొన్నారు.

బీఆర్‌టీయూ యూనియన్ తొర్రూర్ ప్రాజెక్టు కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రాజెక్టు మండల కమిటీనీ ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు గండు సులోచన తెలిపారు. మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు మంగళవారం డిఆర్టియు తొర్రూరు ప్రాజెక్టు కమిటీని నెల్లికుదురు వావిలాల మేచరాజుపల్లి సెక్టార్‌లకు సంబంధించిన అంగన్వాడి టీచర్ ఆయాల కమిటీని ఏకగ్రీవంగా వేసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కరించేందుకు బీఆర్టియు ముందుందన్నారు. నెల్లికుదురు మండల సెక్టార్ టీచర్లు తొర్రూర్ ప్రాజెక్టు కమిటీ ఎన్నుకున్నారు. ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా మద్ది విజయ, ఉపాధ్యక్షులుగా జే.పద్మ కార్యదర్శిగా ఆర్.సరోజ, సహాయ కార్యదర్శిగా ఎం.వెంకటలక్ష్మి, కోశాధికారిగా ఈ.రాజేశ్వరీ, మండల కమిటీ అధ్యక్షులుగా బి.వీరలక్ష్మి, కార్యదర్శిగా కె.మంజుల, కోశాధికారిగా టీ.జ్యోతి, సెక్టర్ కమిటీలు సభ్యులు పెళ్లికూతురు ఎం. సరస్వతి, కే.పద్మ, వావిలాల ఎం.వరలమ్మ, వి.రాజలక్ష్మి, మేషరాజుపల్లి వి.కవిత, లీలావతి, సోషల్ మీడియా ఇన్చార్జి నలమాస శ్రీలక్ష్మి, వీరు తటి మూడు సెక్టార్ల సభ్యులతో కలిసి కమిటీని పూర్తిస్థాయిలో వేశమని తెలిపారు.



ఎడతెరిపి లేని వానలు... ఉప్పొంగిన వాగులు...



నరసింహులపేటలో...



నరసింహులపేటలో...



గూడూరులో...



నెల్లికుదురులో...

- వాగులు... వంకలు... బ్రిడ్జీల వద్ద అధికారులు, పోలీసుల బందోబస్తు
- ఆస్థి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అధికారుల చర్యలు
- వర్షాల పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి... అందుబాటులో వైద్య సేవలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో నదులు వాగులు వంకలు, పొంగిపొర్లు తున్నందున వరద ప్రవాహంతో ఎటువంటి ఆస్తి,ప్రాణనష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం అందుబాటులో ఉండి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులకు తీసుకునే ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌లతో కలిసి కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. మండల స్థాయి అధికారులు వరద ముంపు గురవుతున్న గ్రామాలను గుర్తించి పోలీసు రెవెన్యూ ఎంపీడీవో అధికారులు బృందంగా ఏర్పడి సందర్శించాలని వరద పరిస్థితిని బట్టి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సురక్షిత ప్రాంతాలకు తంలించాలన్నారు. వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేసేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టం ప్రతి అధికారి వద్ద వాహనాలలో తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డుపై వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ సిబ్బందిని నియమించాలని బారికేడ్ చేయించాలన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వరదప్రవాహం హెచ్చు తగ్గులు గుర్తించేలా బెంచ్ మార్క్ ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ కూలీలను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవసాయ పనులకువెళ్లనీయరాదని అధికారులకు ఆదేశాలుఇచ్చారు. నాట్లు నిలుపుదల చేయించాలన్నారు. పశువులను మేతకు తీసుకు వెళ్ళనీయరాదన్నారు. గ్రామాలలో గర్భిణీస్త్రీలను గుర్తించాలని ఆరు నెలలు నిండిన మహిళలను ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా గ్రామాలలో అధికారులు చర్యలు తీసుకుంటూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగింప చేస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ డేవిడ్, వైద్యశాఖ అధికారి హరీష్ రాజు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నరసింహులపేట :మండలంలోని కొమ్ములవంచ నుండి నెల్లికుదురు మార్గంలో ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న వరద.. రాకపోకలు నిలిపివేసి.. సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు. ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి. మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయంలో భారీగా చేరిన వరద నీరు, వరద నీరుతో దర్శనం ఇబ్బందులు పడుతున్న మహిళలు ఉద్యోగులు అధికారుల నిర్లక్ష్యంతో సమాఖ్య కార్యాలయంలో నీళ్ల నిలువ, మండలంలోని కౌసల్యాదేవిపల్లి, ఆకేరువాగు బ్రిడ్జి పైన నుండి మించిపోతున్న నీళ్ల ప్రహహం గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు కారణంగా పలు ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయంలో భారీగా చేరిన వరద నీరు, బడి పిల్లలు ఉపాధ్యాయులు నడవలేని పరిస్థితిలో ఉన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో చిన్న చిన్న కుంటలు అలుగులు పోస్తున్నాయి.మండలంలోని పలు వాగులు, బ్రిడ్జిని పరిశీలిస్తున్న స్థానిక తహసిల్దార్ వివేక్, స్థానిక ఎస్సై సతీష్, బ్రిడ్జిల దగ్గర అధికారులను బందోబస్తు నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంట్లో నుంచి బయటికి వెళ్ల కూడదని ఏమైనా అత్యవసరం ఉంటేనే బయటికి రావాలని మండల ప్రజలని అధికారులు కోరుతున్నారు.

అత్యవసరమైతేనే బయటికి రండి : ఎస్సై సతీష్

ఆకేరు పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ గంద్రాతి సతీష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత వారంరోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మంగళవారం మండలంలోని కౌసల్యాదేవిపల్లి గ్రామం వద్ద ఆకేరు వాగు బ్రిడ్జిపై నీటి ప్రవాహం రెండు ఫీట్ల ఎత్తులో వెళ్తుంది. అధికారులు సందర్శించి రాకపోకలు చేయవద్దని నిలిపివేశారు. కొమ్ములవంచ గ్రామం వద్ద కొత్తచెరువు మేన్ రోడ్డుపై విపరీతంగా ప్రవహిస్తోంది. రాకపోకలు నిలిచిపోయాయి. ఆకేరు పరివాహక ప్రాంతాల ప్రజలు, రైతులు వాగులు, వంకల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

నెల్లికుదురు : ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి నీరు బాగా వరదలు వచ్చి వివిధ ప్రాంతాల నుంచి నీరు ప్రవహిస్తూ రోడ్లు, బ్రిడ్జిలు వద్ద ప్రజలకు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు రెవిన్యూ, పోలీసు, మండల పంచాయతీ సిబ్బంది జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్న తీసుకున్నారు. ఈ సందర్భంగా రావిరాల గ్రామం నుండి రోడ్డుకు వచ్చే రోడ్డం వద్ద రావిరాల సర్పంచ్ సిబ్బంది ఉండి ప్రజలను దాటిస్తూ ప్రజల క్షేమాలను చూసుకున్నాడు. రవిరాల స్టేజి వద్ద ఉన్నటు వంటి రోడ్డు, వావిలాల వద్ద ఉన్నటువంటి రోడ్డు, వావిలాల రాలేరు, ఎర్రబెల్లి గూడెం, మేచరాజుపల్లి, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాల వద్ద ప్రజలు వెళ్లకుండా రెవిన్యూ పోలీస్ పంచాయతీ అధికారులు ట్రాక్టర్లను అడ్డుపెట్టి ప్రజలు వెళ్లకుండా చూసుకున్నారు. ప్రజలు అటువైపు వెళితే ప్రమాదం చోటు చేసుకునే అవకాశాల్ని వివరించి వారికి నచ్చ చెప్పారు. మండలంలో ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు మండల యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యోగేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ తరంగిణి, ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, మండల పంచాయతీ అధికారి పార్థసారథి, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై క్రాంతి కిరణ్

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, తహసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపిఓ బండారు పార్థసారథి, జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, ప్రజలు, మత్స్య కార్మికులు ఎవరు కూడా బయటికి వెళ్ళవద్దు అని అన్నారు. విద్యుత్ స్తంభాల వద్దకు దగ్గరలో ఎవరు కూడా ఉండవద్దని ఈ పరిస్థితుల్లో ముట్టుకోకూడదని అనుకోకుండా స్తంభాలకు విద్యుత్తు సరఫరా అయ్యే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. అంతేకాకుండా రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పూరీలు గుడిసెలు మట్టిగూడలకు ఉన్నటువంటి ఇళ్లలో కూలే ప్రమాదం ఉన్నటువంటి ఇళ్లలో ఉండకుండా సురక్షిత ప్రాంతంలో ఉండాలన్నారు. ఎవరికైనా ఇబ్బంది ఉన్నట్లయితే అధికారులకు ఫోన్ చేసినట్లయితే మీ దగ్గరకు వచ్చి ప్రభుత్వ అధికారులు సహకరిస్తారన్నారు. అవసరమైతే 100 నెంబర్‌కి, ఎస్సై నంబర్ 8712656985, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656986 ఈ నెంబర్లకి ఫోన్ చేయవచ్చు అని అన్నారు.

ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ శశాంక్

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. మంగళవారం భారీ వర్షాలకు వాగులు, వంకలను జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్‌తో కలిసి కలెక్టర్ నెల్లికుదురు, తొర్రూరు, దంతాలపల్లి, మరిపెడ మండలాలలో సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు.నెల్లికుదురు మండలం రావిరాల వద్ద లోలెవెల్ కాజ్వే పైనుండి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించి రైతులతో మాట్లాడారు. నెల్లికుదురు తొర్రూరు మండలాల మధ్య కాచికల్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరు నది ఉధృతిని, అనంతరం అధికారులు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాలలోని గ్రామ ప్రజలను ముందస్తు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. సిబ్బందిని టాక్టర్లను జెసిబిలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి,నెల్లికుదురు తహసిల్దార్లు యోగేశ్వరరావు, ఎంపీఓ బండారు పార్థసారథి, ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, సర్పంచ్ యాదగిరి రెడ్డి, ఒబ్బనీ అనిల్, కొమ్ము అనిల్, బోల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

నర్మెట్ట : వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మంగళవారం ఆదేశించారు. అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు, నర్మెట్ట మండలం వెల్దండ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వలన వెల్దండ-కేసిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో రోడ్డుపైకి బ్యాక్ వాటర్ రావడంతో ముందస్తు చర్యలో భాగంగా ఆ రహదారిని మళ్లించడం జరిగిందని కేశిరెడ్డిపల్లికి వయా వడ్లకొండ, కన్నెబోయిన గూడెం, ద్వారా ప్రజలు వెళ్ళుటకు తగినచర్యలు తీసుకున్నామన్నారు. వెల్దండ-కేశిరెడ్డి పల్లె రహదారిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్‌ను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇస్తూ రిజర్వాయర్లోకి ఎవరిని అనుమతించవద్దని ఎప్పటికప్పుడు రిజర్వాయర్ నీటి మట్టాన్ని నమోదు చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. వరదప్రవాహం వల్ల నీటిమట్టం పెరిగితే పరిస్థితులను బట్టి గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదలాలని సూచించారు. తద్వారా సమీప గ్రామాల వారికి రహదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను నమోదు చేసుకుని వెంటనే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం, అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట తహసిల్దార్ పి.శ్రీనివాస్, చిల్పూర్ తహసిల్దార్ దేవా, ఇరిగేషన్ ఇంజనీర్లు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

లో లెవెల్ కల్వర్టుల వద్ద సాహసం చేయరాదు, పాత ఇళ్ళను ఖాళీ చేయాలి : ఎంపీడీవో అశోక్ కుమార్

పాలకుర్తి : వర్షాల కారణంగా లో లెవెల్ కర్నూల్ వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందని, దాటేందుకు ప్రజలు సాహసం చేయరాదని ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని రాఘవాపురం శివారులో గల లో లెవెల్ కల్వర్టు వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తుండటంతో రోడ్డు మార్గాల మధ్య వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కల్వర్టుల వద్ద ప్రజలు దాటేందుకు తాడు సహాయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాత ఇళ్లలో ఉండరాదని ఖాళీ చేసి బంధువుల ఇళ్లకు వెళ్లాలన్నారు. వర్షాలకు పాత ఇల్లు కూలి ప్రాణహాని జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. వర్షాలకు ప్రజలు ఎటు వెళ్లకుండా ఇళ్ల వద్దే ఉంటే మంచిదన్నారు. వరదల ఉధృతి ఎక్కువగా ఉన్నందున ప్రజలు చేపల వేటకు వెళ్లరాదని సూచించారు.

ఎడతెరిపి లేని వానలు... ఉప్పొంగిన వాగులు... నిండిన చెరువులు...

పాలకుర్తి రూరల్: గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతన్నలకు ఆనందం వెల్లివిరుస్తుంది. వరినాట్లు వేయుటకు మంచి అదనుకు వర్షాలు పడుతున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆరుద్ర పునర్వసు కార్తెలు రెండు గేరువు ఇచ్చిన పుష్యమి కార్తెలో మంచి వర్షాలు పడుతున్నందుకు వరి నాట్లు వేయుటకు మంచి అదునుగా రైతులు పేర్కొంటున్నారు. కాగా మిట్టపంట ముఖ్యంగా పత్తి పంట వేసిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వరి నాట్లు ముమ్మిరి కావడంతో పత్తి పంటలో కలుపు తీయుటకు కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. అందులో వరుసగా ముసుర్లు పడడంతో కలుపు తీయుటకు అదను కూడా సహకరించడం లేదు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ

తొర్రూర్ రూరల్: వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని కంటాయపాలెం, గుర్తూరు గ్రామ శివారులలోని వరద ఉధృతిని ఎంపీపీ పరిశీలించారు. వర్షాల వల్ల పలు గ్రామాల్లో రహదారులపై అడ్డంగా నీరు పారే ప్రాంతాలను గుర్తించి ప్రమాద తీవ్రతను బట్టి ప్రజలు రహదారి దాటకుండా బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ వర్షాలకు కొత్త నీరు ప్రవహించే వాగులు, కాలువల వంటి ప్రదేశాల్లో చేపలు పట్టేజాలర్లు,యువకులు సాహసాలు చేస్తారని, విద్యార్థులు ఆయా ప్రాంతాలను చూడడానికి వస్తుంటారని, అలాంటప్పుడే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, స్థానిక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు పడుతున్న సమయంలోనే కాకుండా ఆ తరువాత కాలంలో పాత మిద్దెలు కూలిపోయే అవకాశం ఉందని వాటిని గుర్తించి అలాంటి కుటుంబాలను శిబిరాలకు, ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో చెత్త, ప్లాస్టిక్‌తో పేరుకుపోయి ఉన్న డ్రైనేజీల వల్ల ఎక్కువగా ఇబ్బందులు వస్తాయని వీటిలో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మరమ్మతులు చేస్తున్న రహదారుల వద్ద గానీ, వివిధ భవనాల వద్ద కానీ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండి సూచికలను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాల్లో టీంలు ఏర్పాటు చేసుకుని రాత్రి సమయాల్లో సైతం చురుకుగా ఉండాలన్నారు. తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవో, ఎంపీవోలు హెడ్ క్వార్టర్‌లో ఉండి సమన్వయంతో పనులు చేయాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ర రాఘవరెడ్డి, పేర్ల జంపన్న, కిన్నెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం... నీట మునుగుతున్న పొలాలు...

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు, చెరువులు అలుగులు, మత్తడి పోస్తుడడంతో వరదల రోడ్లపైకి రావడంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని అమ్మాపురం చెరువు,గుర్తూరు పెద్ద చెరువు అలుగు పోస్తుండడంతో తొర్రూర్ నర్సంపేట ప్రధాన రహదారి ఈదుల వాగు దాటనీయకుండా నీరు రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కంటేయ పాలెం గ్రామ శివారు కస్నాతండాలో వర్షం నీరుకు వరదలతో రైతుల పంట పొలాలు నీట మునిగాయి. ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రజలు పంట పొలాల దగ్గరికి వెళ్లకుండా అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని స్థానిక సీఐ వై సత్యనారాయణ రైతులకు తెలిపారు.

మంగళవారం భారీ వర్షాలకు వాగులు వంకలకు వరద వస్తున్న దృశ్యాలను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్చంద్ర పవర్‌తో కలిసి కలెక్టర్ తొర్రూరు మండలాలలో సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు. మడిపల్లి శివారు ఆకేరు వాగు వద్ద బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాలలోని గ్రామ ప్రజలను ముందస్తు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, నెల్లికుదురు, తొర్రూరు, మరిపెడ, తహసిల్దార్లు యోగేశ్వరరావు, ప్రసాద్, ఎంపీడీవో సింగారం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకేరు వాగు సరిహద్దు గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి : తొర్రూర్ సిఐ సత్యనారాయణ

మండలంలోని కస్నాతండా ఆకేరు వాగుకు దగ్గరగా ఉండటంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో కస్నా తండ ప్రజలను అప్రమత్తం చేశారు. అనంతరం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, చెరువులు,కుంటలు,వాగులు పొంగి పొర్లుతుండడంతో ఎవరు కూడా చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు సిఐవెంట తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, ఎంపీఓ గౌస్, ఎస్ఐ జగదీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి : సీఐ వై.సత్యనారాయణ

తొర్రూరు : మహబూబాబాద్ జిల్లాను రెడ్ జోన్‌గా ప్రకటించినందున ప్రజలు, రైతులు, కూలీలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు సిఐ వై.సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. తొర్రూర్ మండలంలో అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఎవరు కూడా నాట్లు వేయడానికి కూలీలను తీసుకెళ్లకూడదన్నారు. వాగులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నందున రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నందున అత్యవసరమైతే తప్ప ఎటువంటి ప్రయాణాలు చేయకూడదని, బోర్ బావుల వద్ద, కరెంటు స్తంభాల వద్ద జాగ్రత్త వహించాలని ఆయన కోరారు.

నమిలిగొండ పెద్దచెరువు మత్తడి... ప్రజల రాకపోకలు బంద్...

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని నమిలిగొండ గ్రామంలో పెద్దచెరువు మత్తడి పోస్తున్న క్రమంలో హై లెవెల్ బ్రిడ్జి రోడ్డు మరమ్మతులు పనులు పూర్తి కాకపోవడంతో ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానిక తహశీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరివెంట ఇంచార్జీ ఆర్డీఓ సుహాసిని, ఆర్ఐలు అర్జున్, సర్పంచ్ ఉప్పల స్వామి, ఎంపిటిసి రజాక్, పంచాయితీ కార్యదర్శి జేసుమణి, తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వట్టివాగు...

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలో వట్టీ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. కేసముద్రం-గూడూరు వేళ్ళే రహదారి మూత పడినవి కావున ఉప్పరపల్లి, అర్పనపల్లి, కాట్రపల్లి, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్ఐ తిరుపతి అన్నారు.



నర్మెట్టలో...



పాలకుర్తిలో...



తొర్రూరు రూరల్‌లో...



తొర్రూరు రూరల్‌లో...



స్టేషన్‌ఘన్‌పూర్‌లో...

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ ఉపేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలయని వ్యక్తీ గందంపల్లి వెంకటేశ్వర టైల్స్ ఫ్యాక్టరీ వెనకాల కొనఊపిరితో వుంటే అతనిని అంబులెన్స్‌లో తరలించగా మార్గ మధ్యలో చనిపోయాడని తెలిపారు. ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే బయ్యారం ఎస్ఐకు వివరాలు తెలుపాలని కోరారు.

దేశెట్టి రామచంద్రయ్యకు విప్లవ జోహార్లు

నవ తెలంగాణ-బయ్యారం

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ దేశెట్టి రామచంద్రయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మరణం పట్ల సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ విచారం వ్యక్తం చేస్తూ విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేస్తుందని న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బయ్యారం వాసి మృతి

నవతెలంగాణ-బయ్యారం

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో బయ్యారం వాసి ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందారు. మండలంలోని సింగారం గ్రామానికి చెందిన సపవత్ శివ(40) కామేపల్లి మండలంలో రోడ్డు ప్రమాదం జరగడంతో అక్కడికక్కడ మతి చెందారని స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు.

నవాబుపేటను సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నవాబుపేట గ్రామాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ గ్రామంలో జరుగుతున్న ప్లాంటేషన్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఆర్డిఓ, ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రజిత, ఎంపీడీవో సురేందర్ తదితరులు ఉన్నారు.

ఎల్ఐసి బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మదనతుర్తి గ్రామానికి చెందిన పిండగ సోమక్క అనే వ్యక్తి ఎల్ఐసిలో పాలసీ చేసి ఇటీవల మృతి చెందడంతో ఆమె నామిని భర్త ఆయన పిండగ రాములకు ఒక లక్ష 65 వేల రూపాయల చెక్కును ఆ గ్రామ సర్పంచ్ కొమ్ము అనిల్ చేతుల మీదుగా అందించినట్లు ఎల్ఐసి తోర్రూర్ బ్రాంచ్ మేనేజర్ హెచ్ నరసింహ రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీ తీసుకుంటే కుటుంబానికి రక్షణ ఉంటుందని అన్నారు. ఎల్ఐసిలో పాలసీ చేయండి మీరు ధీమాగా ఉండండి అని అంటూ ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కూడా ఉంటుందని అన్నారు. ఎల్ఐసి పాలసీ తీసుకుంటే మీ కుటుంబం ఏ ప్రమాదం జరిగినా ఆ వ్యక్తికి భీమ అందుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి వ్యక్తికి పాలసీ లేకపోతే కష్టతరంగా ఉంటుందని అన్నారు. కనుక ప్రజలు బీమా పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో శంకర్, ఎల్ఐసి ఏజెంట్ దాసరి యాకన్న, నాయకులు మందు అశోక్, బేతామల్ల వెంకటరమణ, సయ్యమంగి యాదగిరి, బేతమల సాయిలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-దామెర

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జనశిక్షణ సంస్థ డైరెక్టర్ ఎండి.ఖాజా మస్రుద్దీన్ అన్నారు. .మండల కేంద్రంలో జనశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బ్యూటీషియన్ వంటకాలపై మహిళలకు శిక్షణ నిర్వహించారు. మహిళలు వారి అనుభవాలను శిక్షణపై అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి సాధనకు జేఎస్ఎస్ సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో ముందడుగు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, సుజిత్, తిరుపతి, రిసోర్స్ పర్సన్‌లు సునిత, సంధ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వెంకటపాలెం వాగు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని వెంకటపాలెం చెరువులోకి చుట్టుపక్కల గ్రామాల వరద నీరు చేరడంతో మత్తడి ఉప్పొంగిపోస్తుంది. మత్తడి వాగు మండలంలోని నందిగామ గ్రామానికి వెళ్లే దారిలో ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. వాగు దాటే ప్రయత్నం ఎవరు చేయకూడదని నల్లబెల్లి ఎస్సై నగేష్ పర్యవేక్షించి అక్కడి ప్రజలకు సూచించారు. ఇంకా వర్షాలు పడే అవ కాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

వాటర్‌ఫిల్టర్‌ను ప్రారంభించిన ఒడీసీఎంఎస్ చైర్మన్



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని రాగంపేట గ్రామపంచాయతీ పరిధిలో బాలవికాస ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ఒడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ భాష బోయిన అయిలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో నూతనంగా వాటర్ ప్లాంట్ నిర్మాణం ఏర్పాటుకు ముందుకు వచ్చిన బాల వికాస సంస్థను వారు అభినందించారు. గ్రామంలో ఉన్న ప్రజలకు స్వచ్ఛమైన నీరు వాటర్‌ప్లాంట్ ద్వారా అందిస్తామని ఈసందర్భంగా బాలవికాస సంస్థ వారు వెల్లడించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, బాల వికాస సంస్థ వారిని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు బత్తిని స్వప్నశ్రీనివాస్, బాలవికాస సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, కమిటీ చైర్మన్ భూక్య జితేందర్, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పనివేళల మార్పు ఉత్తర్వులు ఉపసంహరించాలి

నవతెలంగాణ-ఐనవోలు

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ఉదయం 9గంటలకు బదులు 9.30 గంటలకు ప్రారంభించటం అశాస్త్రీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్, ఐనవోలు మండల శాఖ అభిప్రాయ పడింది. పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్‌హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉంది. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పనివేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయటం విచారకరం. ఈమార్పు వల్ల విద్యార్థులకు కాని, తల్లిదండ్రులకు కాని ఎటువంటి ఉపయోగం లేకపోగా, ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపుతుంది. కనుక రాష్ట్ర విద్యాశాఖ పాఠశాలల పనివేళలల మార్పుపై అశాస్త్రీయంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఐనవోలు మండల ఇన్‌ఛార్జ్ సిఎస్ఆర్ మల్లిక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చుంచుకాల లింగారావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.రవీందర్, బి.బ్రహ్మచారిలు డిమాండ్ చేశారు.

అప్రమత్తంగా ఉండండి.. అత్యవసరమైతేనే బయటకు రండి

ఎంపీపీ ఊడుగుల సునీత



నవతెలంగాణ-నల్లబెల్లి

హైదరాబాద్ వాతావరణ శాఖ రెడ్‌అలర్ట్ ప్రకటించినందున ప్రజలందరూ కురిసే భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతేనే బయటకు రావా లని ఎంపీపీ ఊడుగుల సునీతప్రవీణ్‌గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లాలో గత మూడురోజుల నుండి విస్తృతంగా కురుస్తున్న అతి భారీవర్షాలకు వ్యవసాయ రైతులు పొలాల వద్దకు, వాగులు, కాలువలు దాటుతున్నప్పుడు చిన్నదే కదా అని సాహసం చేసి దాటకూడదన్నారు వృద్ధులు, పిల్లలు బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. వర్షాలకు జారిపడే అవ కాశం ఎక్కువగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ప్రాణహాని జరిగే అవకాశం ఉం దని తెలిపారు. చెరువులలో, వాగులలో చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. శిదిలావస్థలో ఉన్న ఇండ్లలో, పాత ఇండ్లలో ఉన్నవారు వాటిని వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లి జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ప్రజా ప్రతినిధులకు, పోలీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఫొటో ఉంది.

మానవత్వం చాటుకున్న చిన్నరాజు



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రానికి చెందిన పసునుటి మల్లికమ్మ మంగళవారం ఉదయం 8 గంటలకు పక్షవాతం వచ్చి వాకిట్లో పడిపోయింది. చుట్టుపక్కల వారు స్పందించి వెంటనే గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లగా వెంటనే పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. అంబులెన్స్ కి ఫోన్ చేయగా భారీ వర్షాల కారంగా గ్రామంలోకి అంబులెన్స్ రావడం కుదరదని తెలిపారు. గ్రామస్తులు ఏం చేయాలో తోచని పరిస్థితిలో ఉన్నారు. గొర్రెల మేకల పెంపకదార్ల సంఘం మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు వెంటనే స్పందించి ఆయన దిన సరిగా డ్యూటీ చేసే స్కూల్‌వ్యాను ఎక్కించుకొని ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షం నీటిలో సైతం ఎదురుగా అంబులెన్స్‌కు చేరవేసారు. మనవత్యం చాటుకున్న చిన్నరాజుకు మల్లికమ్మా కుటుంబ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు వీఆర్ఏలను పేస్కేల్ ఇస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఇజ్జగిరి సతీష్, జ్యోతి, నాగరాజు, దాసరి రాకేష్, గోల్కొండ రాజయ్య, వరమ్మ , పాండవుల కొమురయ్య వీఆర్ఏలు పాల్గొన్నారు.

నూతన ఎస్సైకి అభినందనల వెల్లువ



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఇమ్మడి వీరాభద్రరావును మంగళవారం ఉట్టి తండా, హక్యతండా బీ ఆర్ ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్‌నాయక్, నాయకులు హట్యా నాయక్, హనుమా, భోజ్యా, బజ్జు, మోహన్, రాజు, హనుమా, దేవా తదితరులు పాల్గొన్నారు.

నగరం వరద ప్రభావానికి గురికావడానికి స్థానిక ప్రజాప్రతినిధులే కారణం



నవతెలంగాణ-కాజీపేట

నగరం నడిబొడ్డున కాలనీలు వరద ప్రభావానికి గురికాడానికి స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమేనని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని వరద ప్రభావానికి గురైన 49వ డివిజన్ లో జులైవాడ, ప్రకాశ్ రెడ్డిపేట, వీడియో కాలనీ, రామకృష్ణ నగర్, బంధంచెరువు, నాగేంద్రనగర్‌కాలనీ పరిసర ప్రాంతాలలో జంగా రాఘవరెడ్డి పర్యటించి వరద ప్రవానికి గురైన కుటుంబాలను కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా జంగా మాట్లాడుతూ 9 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో నగరం నడిబొడ్డున కాలనీలో వరద ప్రభావానికి గురైతుంటే స్థానిక శాసనసభ్యులు మాత్రం కాలనీలను ప్రజలను పట్టించుకోకుండా ఓట్లు రాజకీయం చేస్తు కాలం గడుపుతున్నారని, గత ఏడాది వరదలు వచ్చినప్పుడు నగరంకు విచ్చేసిన కేటీఆర్ రాబోయే వర్షాకాలంలోపు కాలనీలు వరద ప్రభావానికి గురి కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా తిరిగి వర్షాకాలంలో కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ పరిపాలనకు నిలువుటద్దం నిదర్శనం నీట మునిగిన కాలనీలేనన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల కష్టాలను అర్థం చేసుకొని కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపించి, జరిగిన నష్టానికి నష్టపరిహారం చెల్లించి, ప్రజ లను సురక్షిత ప్రాంతానికి తరలించలన్నారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు కే.ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రణధీర్‌రెడ్డి, కట్ట రఘుపాల్ రెడ్డి, సూదుల రత్నాకర్ రెడ్డి, ఎన్‌వీ రవీందర్‌రెడ్డి, వల్లపు యాదగిరి, కొండ్ర శంకర్, ఎర్రి రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కోట ప్రసాద్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం సెంటర్‌ను తనిఖీ చేసిన క్రైమ్ డీసీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఉన్న ఏటీఎం సెంటర్‌లో చోరీకి ప్రయత్నించిన విషయం తెలుసుకున్న క్రైమ్ డీసీపీ మురళీధర్, పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, ఆత్మకూరు సిఐ రవిరాజ్‌లు తనిఖీలు చేశారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఏటీఎం సెంటర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు నలుగురు సోమవారం తెల్లవారుజామున ఇండియన్ వన్ ఏటీఎం సెంటర్‌లో చొరబడి వెల్డింగ్ మిషన్‌తో కట్ చేసి ఏటీఎంను తెరిచేందుకు ప్రయత్నించారు. అది తెరుచుకోకపోవడంతో నలుగురు వ్యక్తులు టాటా సుమోలో పారిపోయారు. వారి వివరాల ఆచూకీ కోసం నిందితులు వాడిన వాహన నెంబర్‌తో గుర్తించేందుకు పోలీసులు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. సీఐ రవిరాజును క్రైమ్ డిసిపి మురళీధర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితుల ఫింగర్ ప్రింట్ ఆధారంగా గుర్తించి త్వరలో పట్టుకుంటామని డిసిపి తెలిపారు. అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో రక్షణగా ఉంటుందని నిందితులను వెంటనే గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వరదలపై పోలీసులు ప్రజలను అప్రమత్తం చేయాలి



లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన సిపి ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-మట్టెవాడ

వరదల్లో చిక్కుకున్న ముంపు ప్రాంత ప్రజలను పోలీసులు రెస్క్యూ బృందాల ద్వారా పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదల్లో చిక్కుకున్న లోతట్టు ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం క్షేత్రస్థాయిలో పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. వరంగల్ హంటర్‌రోడ్ లోని ఎన్టీఆర్ కాలనీ, సాయినగర్ కాలనీ, సంతోషమాత కాలనీ, బృందావన్‌కాలనీల్లో పూర్తిగా వరద నీరు రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి ట్రాక్టర్‌లో ప్రయాణించి ప్రస్తుత పరిస్థితులను అంచనా వేస్తూ పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వరద అధికంగా ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని, ఇళ్లలో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు మట్టేవాడ సిఐ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో రెస్క్యూ బందం బోట్ల సహాయంతో లైఫ్ జాకెట్లు వేసి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. పోలీస్ కమిషనర్‌తో పాటు డిసిపి భారీ, వరంగల్ ఏసీబీ బోనాల కిషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వర్షాలతో అతలాకుతలం

చెరువులను తలపించిన పంట పొలాలు

పాక్షికంగా కూలిన ఇండ్లు



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. ఎక్కడ చూసినా వరద నీరు ఉరకలెత్తి ప్రవహించింది. పంటచేలన్ని నీటితో నిండిపోయి చెరువులను తలపించాయి. చలివాగు ప్రాజెక్టులోకి సమృద్ధిగా నీరు చేరి అలుగు పోస్తోంది. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో బొమ్మకంటి ముత్యాలు, బొమ్మకంటి కుమారస్వామి, దిడ్డీ ప్రమీల, బత్తిని పాణి, రాయరాకుల సమ్మయ్యలకు చెందిన ఇండ్లు పాక్షికంగా కూలిపోవడంతో స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ చొరవ తీసుకొని బాధితులను వారి బంధువుల ఇండ్లకు పంపించారు. నేరేడుపల్లె గ్రామంలో పెండేల రాజు, జనగాని ఓదలక్ష్మి, హరికృష్ణలకు చెందిన ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. ఇల్లు కూలిపోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిల దృష్టికి తీసుకెళ్తామని సర్పంచులు బొమ్మకంటి సాంబయ్య, ఆకుతోట రాజేష్‌లు తెలిపారు. బాధితులకు భరోసా ఇచ్చారు.

నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేశారు

వర్షాకాలం వచ్చిందంటే

హనుమకొండ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ముంపుకు గురైన 9వ డివిజన్‌లో కాకతీయ కాలనీ 1, 2, వడ్డెర కాలనీ 4వ డివిజన్ జ్యోతిబసుకాలనీ, లోటస్ కాలనీ, జ్యోతి రావు పూలే కాలనీల్లో స్థానికులతో కలిసి వాస్తవ పరిస్థితులను అంచనా వేస్తూ వరద నీటి నుండి ఆకాలనీలను విముక్తి చేయడానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి తాత్కాలిక పనులు చేపట్టారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని నాలుగో డివిజన్ లోటస్ కాలనీలో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి జామ్ అవ్వటంతో స్థానిక ప్రజల ఇళ్లలోకి నీళ్లు వచ్చి అవస్థలు పడటాన్ని గమనించిన రాకేశ్ రెడ్డి తానే స్వయంగా ప్రైవేటు జేసిబితో నిలిచిపోయిన నీటిని తొలగించే మరమ్మతులు చేయించడం జరిగింది. దీంతో ఉపశమనం లభించిన స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈసందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్‌ను అద్దం ముక్క చేసిన అనే ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఒక్కసారి బయటికి వస్తే నీ భాగోతం ప్రజల బాధలు కనిపిస్తాయి. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వినయ్‌భాస్కర్ నీ ఏలుబడిలో వరంగల్ ఎలా మునిగిందో ఒక్కసారి చూడు, తూతూ మంత్రంగా ఏ పూట కా పూట మాటలు చెప్పి తప్పించుకొని ప్రజలను ఇన్నాళ్లు మోసం చేశావు. నీపనితనానికి ఈవరదలే నిదర్శనం. వర్షాకాలం వచ్చిందంటే వరంగల్ ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదని అలాగని ఇళ్లలో ఉండే పరిస్థితి కూడా లేదన్నారు. బయటికి వస్తే వర్షంతో తడుస్తారు ఇంట్లో ఉంటే వరదల్లో మునుగుతారు. ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకొకటి లేదు. తెలంగాణ రాష్ట్రానికే రెండవ రాజధానిగా చెప్పుకునే మన వరంగల్‌కు ఇంకా 50 ఏళ్ల నాటి మాస్టర్ ప్లాన్ వాడటం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం, ఎక్కడికక్కడ నాలాలు, కుంటలు, చెరువులు కబ్జాలకు గురవడమే ప్రధాన కారణమని అసహనాన్ని వ్యక్తం చేశారు. వర్షం వచ్చినప్పుడల్లా అధికార పార్టీ నాయకులు అధికారులు తూతూ మంత్రంగా పర్యటించి ప్రకటనలు చేయటం తప్ప పని చేయడం లేదు. కనీసం ఈవరదలు అన్ని రోజులు ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వారితో పాటు కస్తూరి నవీన్, ఓంప్రకాష్ యాదవ్, కస్తూరి నవీన్, ప్రవీణ్, రాజశేఖర్, శివరాం, భాస్కర్, వెంకన్న, సతీష్ రెడ్డి, వంశీ, రాజేష్, అనిల్‌లు ఉన్నారు.

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మద్దెల సూర్యనారాయణ మంగళవారం ఉదయం గుండెపోటుతో మరణించినట్లు ఎస్సై పిట్టల తిరుపతి తెలిపారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన కొత్తగూడెం మండల నివాసి అని తెలిపారు. బదిలీపై వచ్చి ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నట్లు వారు తెలిపారు. గత వారంరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించినట్లు వారు తెలిపారు. మృతుని కుటుంబీకులను ఎస్సై పిట్టల తిరుపతి పరామర్శించారు. అనంతరం వరంగల్ సిపి రంగనాథ్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి రూ.20 వేలు దహన సంస్కారాల నిమిత్తం అందించినట్లుగా వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వరంగల్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.శోభన్, ఖానాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీట మునిగిన దళిత కాలనీ



నవతెలంగాణ-ఆత్మకూర్

గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురుస్తున్న భారీ వర్షానికి లోతట్టు ప్రాంతమైన ఎస్సీ కాలనీ ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో నిలువ నీడ లేకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలోని ఎస్సీకాలనీలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి ఇండ్లలోకి చేరుకోవడంతో కట్టుబట్టలు పిల్లాపాపలతో ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఉదయం నుంచి వరద నీరు వస్తుందని ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఎలుకటి ప్రభాకర్, రవి, శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద నీరు గ్రామం నుంచి బయటకు వెళ్లే దారి లేక దళిత కాలనీ నీట మునుగుతుంది. గత రెండు సంవత్సరాల నుంచి వర్షాలు కురిసినప్పుడల్ల పజలు ఇబ్బందులు పడుతున్నా కూడా అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని డ్రైనేజీ నిర్మాణం చేయకపోవడం వల్ల ఈసమస్య తలెత్తుతుందని గ్రామస్తులు అంటున్నారు. వెంటనే జిల్లా అధికారులు చొరవ చూపి వరద నీరును కాలనీ నుంచి వెళ్లే విధంగా కాలువలు తీయాలని కోరుతున్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఆశాజ్యోతి 40 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్కూల్ బ్యాగులను అందజేశారు. స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం పాఠశాలలో మంగళవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఉపాధ్యాయురాలు ఆశాజ్యోతి రూ.15 వేల విలువగల బ్యాగులు అందజేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రతిఒక్క ఉపాధ్యాయుడు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు సహాయసహకారాలు అందించాలని సూచించారు. ఉపాధ్యాయురాలు ఆశాజ్యోతిని శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ, ఉపసర్పంచ్ సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జంగా పరామర్శ

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ కాజీపేట బాపూజీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిగే శివకుమార్ తండ్రి బుచ్చయ్య గుండెపోటుతో మంగళవారం మరణించగా విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, బుచ్చయ్య మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీరజాలి, 47వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు, కాసర్ల నగేష్, చిన్న సత్యవరం మధుకర్, సురేందర్, చింటూ, శ్రీను, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సోమిడిలో చోరీ

28 గ్రాముల బంగారం, రూ.20 వేల వేల నగదు అపహరణ

నవతెలంగాణ-కాజీపేట

గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగుల గొట్టి బంగారం, నగదును అపహరించుకపోయిన సంఘటన మంగళవారం కాజీపేట పట్టణం సోమిడిలో వెలుగు చూసింది. కాజీపేట పోలీసులు తెలిపిన వివరాలు మేరకు సోమిడిలోని పంతుర్తి అయిలయ్య కాలనీలో ఉండ్రాతి రమేష్ భార్య పిల్లలతో నివాసం ఉంటారు. సోమవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి సమీపంలోని బందువుల ఇంటికి వెళ్లారు. రాత్రి 10.30గంటలకు ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం, ఇంట్లోని బీరువా తాళం పగుల గొట్టి ఉన్నట్లు తెలిపారు. బీరువాలోని 28 గ్రాముల బంగారం వస్తువులు, రూ.ఇరవై వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. దీంతో బాధితుడు రమేష్ మంగళవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



నవతెలంగాణ-పలిమెల

పలిమెల మండలంలోని సర్వాయి పేట గ్రామంలో మంగలవారం గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. ఈదాడి లో 200 లీటర్ల బెల్లం పానకం, 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పలిమెల ఎస్సై అరుణ్ తెలిపారు. అలాగే నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో సివిల్ కానిస్టేబుల్‌లు క్రాంతి కుమార్, సంపత్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు కట్టకు మరమ్మత్తులు చేపట్టిన సర్పంచ్



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో సోమవారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి ఊర చెరువు ఆనకట్ట సమీపంలో చెరువుకట్టపై నుంచి నీరు ప్రవహిస్తు చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని గ్రహించి స్థానిక రైతులు సర్పంచ్ అమ డగాని రాజుయాదవ్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి మంగళవారం వ ర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇసుక బస్తాలు నింపించి ట్రాక్టర్‌లో తరలించి నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయించారు. ఈకార్యక్రమంలో స్థానికులు ఎల్లయ్య, సాయిలు, వెంకట్‌రాజు, సదానందం, అనిల్, సమ్మయ్య, పాషా, రాజు, రమేష్, గ్రామస్తులు, రైతులు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని కల్లెడ, ఆకేరు వాగు బ్రిడ్జి వద్ద, తురుకల సోమారం, కొంకపాక, గోపనపల్లి, పర్వతగిరి పోలకమ్మచెరువు దగ్గర రోడ్లు వరద ఉధృతి కారణంగా దెబ్బతిన్నాయన్నారు.అలాగే గ్రామాల్లో రోడ్ల మీదికి నీరు రావడం వలన ప్రజలు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి ప్రజలు గాని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రజల వాహనాదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, రోడ్ల మరమ్మతులు చేపట్టి వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ద్విచక్ర వాహనంపై నుండి పడి వృద్ధుడు మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని రామాలయంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న జక్కుల పెద్ద సారయ్య (81) సోమవారం ఉదయం రామాలయంలో పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో వర్షం పడడంతో దారిలోని వ్యక్తి పెండ్యాల మహేందర్ వాహనం ఆపి నడవలేక పోతున్నాను ఇంటి దగ్గర దింపమని అడగగా మహేందర్ తన ద్విచక్ర వాహనంపై సారయ్యను తీసుకొని వస్తుండగా కండ్లు తిరిగి వాహనంపై నుండి క్రింద సిసిరోడ్డుపై పడడంతో తలకు తీవ్రమైన గాయం తగలగా వెంటనే తన కుమారులు రవి, సాంబయ్య ఎంజీఎం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించినట్లు వారి కుమారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై నగేష్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

తహసీల్దార్‌కు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని గత మూడు సంవత్సరాల నుండి ప్రజలకు సేవలు అందిస్తున్న తహసిల్దార్ డీఎస్ వెం కన్నకు పదోన్నతిపై డిప్యూటీ కలెక్టర్‌గా నియ మితులైన డీఎస్ వెంకన్నకు మండల ప్రజా ప్రతి నిధులు, ప్రజలు అధికారులు అభినందనలు తెలి పారు.

గంగమ్మ తల్లికి ముదిరాజ్‌ల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆకేరు వాగు పాత బ్రిడ్జి వద్ద మంగళవారం ముది రాజ్‌లు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈకార్యక్రమంలో కల్లెడ గ్రామా నికి చెందిన ముదిరాజ్‌లు బోనగిరి పద్మ, నీరటి రాణి, తుంగ రామక్క తది తరులు పూజల్లో పాల్గొన్నారు.

గురుకులాలలో అధిక సీట్లను కేటాయించండి

గురుకుల సెక్రెటరీని కలిసిన రామన్న నాయక్



నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ గురుకుల సెక్రటరీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన నవీన్ నికోలస్‌ను తెలంగాణ విద్యార్థి ఉద్యమనేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామన్న నాయక్ మంగళవారం హైదరాబాదులో కలిసి గురుకుల పాఠశాలల్లో అధికంగా సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సెక్రటరీ నికోలాస్ బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గురుకులాలలో పేద విద్యార్థుల కోసం ప్రతి గురుకులానికి అదనపుసీట్లను కేటాయించాలని నూతన గురుకులాల కార్యదర్శి నవీన్ నికోలాస్ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ మండల శాఖ అధ్యక్షుడు భూక్య మంగీలాల్ పాల్గొన్నారు.

స్టూడెంట్ లీడర్ల ఎన్నికలు



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని మరిమిట్ట గ్రామంలో ఉన్న జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఎస్పిఎల్, డిఎస్‌పిఎల్, స్పోర్ట్స్ లీడర్ల నియామకం కోసం ఎన్నికల ప్రక్రియను కొనసాగించారు. బరిలో ఉండే విద్యార్థులు నామినేషన్ల ప్రక్రియ, ప్రచార అనంతరం ఎన్నికల్లో ప్రక్రియలో భాగంగా పోలింగ్ బూతులను బ్యాలెట్ బాక్సులను, ఏర్పాటు చేయగా ఓటింగ్ ప్రక్రియను చేపట్టారు.ఎన్నికల ప్రక్రియ ద్వారా పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో విద్యార్థులు స్పష్టమైన అవగాహన పెంపొందించుకున్నారు. ఓటింగ్ అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ఎస్‌పిఎల్‌గా దివ్య, డిఎస్పిఎల్‌గా సునయశ్రీ, స్పోర్ట్స్ లీడర్‌గా హారిక, ఐశ్వర్యలను ఎన్నుకుని వారికి బాధ్యతలను అప్పగించారు.

ప్రధాని మోడీ సైనికుని భార్యకు రక్షణ కల్పించలేరా..?

ప్రజలను కాపాడలేని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందే

బీఎస్పీ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం

నవతెలంగాణ-జనగామ

దేశ సైనికుని కుటుంబానికి రక్షణ కల్పించకుండా ప్రజలను కాపాడుకోని ప్రధాని మోడీ సర్కార్ వెంటనే గద్దె దిగాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో మణిపూర్ సంఘటనలపై బీఎస్పీ జనగామ నియోజకవర్గం ఇంచార్జీ జేరిపోతుల కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల రత్నం పాల్గొని మాట్లాడుతూ బీజేపీ కుట్రలో భాగమే మణిపూర్ రాష్ట్రంలో ఘర్షణలు అన్నారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలను బర్తరఫ్ చేయాల్సిందే నని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడుతున్నటువంటి ఓ సైనికుడి భార్యను వివస్త్రను చేసి అతి దారుణంగా ఆటవికంగా ప్రవర్తించడం దుర్మార్గం అన్నారు. ఈసంఘటనపై ప్రధాని మోడీ మౌనం వహించడం సిగ్గుచేటని విమర్శించారు. బిజెపి పాలనలో దేశంలో ప్రజలకు రక్షణ కరువైందన్నారు. జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్ధయ్య పాల్గొని నిరసన తెలిపారు.

మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలి : జేఏసీ





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జీపీ ఉద్యోగ కార్మికులకు వేతనం 27 వేల రూపాయలు చేయాలని, పంచాయితీ కార్మికుల మల్టీపర్పస్ విధానం రద్దువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. చిల్పూర్ మండలంలో అధ్యక్ష కార్యదర్శులు జీడి ఆనందం, గుగులోత్ రతన్ సింగ్ ఆధ్వర్యంలో కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్పూర్ మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ సమ్మె 20వ రోజుకు చేరిన ప్పటికీ ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా తలకిందులు తపస్సు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు కందాలోజు రాజు చారి, మండల కార్యదర్శి రావుల జగన్నాథం, మండల నాయకులు బోసురాజు, కుంభం రాజు, ఎడ్ల రాజు, గుర్రం పెంటమ్మ, గోవింద్ లక్ష్మి, సింగపురం కొమరమ్మ, గుర్రం లక్ష్మి, జలగం పీరమ్మ, సారయ్య, రాజేష్, హరిలాల్, శ్రీను, వెంకట్రాజ్యం, సుమన్, రాజు, రేణుక, స్వర్ణ,రాధిక, రజిని,బాబు, అరవింద్, వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా రాజశేఖర్



నవతెలంగాణ-తొర్రూరు

అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు మండల అధ్యక్షులుగా రాయిశెట్టి రాజశేఖర్‌ను నియమించామని యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు మండల అధ్యక్షులుగా రాయిశెట్టి రాజశేఖర్‌కి నియామక పత్రం అందజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కష్టపడి పనిచేస్తున్న రాజశేఖర్ సేవలను గుర్తించి తొర్రూరు మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని పవన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల ఉపాధ్యక్షులు బండ కిరణ్, దంతాలపల్లి మండల అధ్యక్షులు ముక్కెర ఉమేష్, మహంకాళి అశోక్, ఎర్ర భగత్, తండ సురేష్, మంగళపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం అందచేత



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున అందించినట్లు బ్రాహ్మణ కొత్తపల్లి ఎన్‌జీఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు చిర్రా ఏకాంతం గౌడ్ తాళ్ల మహిపాల్ రెడ్డి తెలిపారు మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బెజ్జం రాందాస్, అదే గ్రామానికి చెందిన చింతకుంట్ల వెంకన్న కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి ఓదార్చి బియ్యం అందించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో ఇద్దరూ ఇటీవల మరణించడం బాధాకరమని అన్నారు. వీరు గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారని, వీరు మృతి చెందడం గ్రామానికి తీరనిలోటని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌జీఎఫ్ సభ్యులు సింగారపు యాకేష్, పెరుమాండ్ల సుమన్, తాళ్ల ప్రభాకర్‌రెడ్డి, వేములకొండ ఉమేష్, రాపాక చందు, బింగి శంకర్, జిల్లా ఉపేందర్, రాపాక ప్రవీణ్, మోహిన్ పాష, నాయకులు, వార్డు సభ్యుడు కారం ప్రశాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ జిల్లా సోమయ్య, చింతకుంట్ల సోమయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

317 ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టర్ ఆవిష్కరణ



నవతలంగాణ-నెల్లికుదురు

జీవో 317 ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని సంఘం ఇందిరా పార్క్ వద్ద ఈనెల 29న తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని సంబంధిత వాల్ పోస్టర్‌ను మండల తహసిల్దార్ యోగేశ్వర రావు చేతులమీదుగా ఆవిష్కరించినట్లు జీవో 317 ఉద్యోగ ఉపాధ్యాయ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ సహాయ కార్యదర్శి గోంగూరి బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని అన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవో 317 ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ కార్యదర్శి బొంగోని బాలరాజు, ఉపాధ్యాయులు సోమయ్య, సుధాకర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గోబార్ గ్యాస్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గోబార్ గ్యాస్ పనులను సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి, డీపీవో రంగచారి మంగళవారం ప్రారంభించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రటరీ రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, రామారావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారించాలి : ఎస్ఎఫ్ఐ







నవతెలంగాణ-నరసింహులపేట

జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చెపట్టిన జీపు జాత మంగళవారం నర్సింహులపేట మండలానికి చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాలపల్లి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పేరుకు పోతున్నా ఇక్కడ ఉన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో దాదాపు 3800 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నర్సింహులపేట మండల కేంద్రంలో ఉండాల్సిన గురుకులంను తక్షణమే మరిపెడ నుండి నర్సింహులపేట తరలించాలన్నారు.నర్సింహులపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పెరిగిపోతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మన ఊరు-మన బడి పథకం కాంట్రాక్టర్ల పాలైందన్నారు.మెదటి విడుతలో పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదు, పూర్తైన పనులు కూడా నాసిరకంగా చేసి,చేతులు దులుపు కున్నారన్నారు. జిల్లాలో చాలా గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం జిల్లాలో విద్యారంగ సమస్యలు లేకుండా చేయడమే అన్నారు. విద్యార్థులు అందరూ అపూర్వ స్వాగతలు పలికి,మా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు, సహాయ కార్యదర్శి జ్యోతి, జిల్లా నాయకులు రజిత, అమీర్, జశ్వంత్, అనిల్, అఖిల్, ప్రవీణ్, యాకన్న, మహేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు పట్ల మాధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చేపట్టిన జీపు జాత మండల కేంద్రానికి మంగళవారం చేరుకుంది. ప్రభుత్వ పాఠశాల, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను సందర్శించారు. మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలకు శాశ్వత బిల్డింగ్ నిర్మించాలని కోరారు. మనఊరు-మనబడి పథకం అన్ని పాఠశాలలో అమలు చేయాలని కోరారు. విద్యారంగంలోని సమస్యలను వెలికి తీసేందుకే ఈ యాత్ర యొక్క ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు, సహాయ కార్యదర్శి జ్యోతి, జిల్లా నాయకులు రజిత, అమీర్, జశ్వంత్, అనిల్, అఖిల్, ప్రవీణ్, యాకన్న, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

బయ్యారం : విద్యారంగ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 24న ప్రారంభమైన జీపు యాత్ర రెండో రోజు మంగళవారం బయ్యారం మండలానికి చేరుకున్న సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు నంబూరి మధు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గుగులోతు సూర్య ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, యాత్ర రథ సారధి కేలోతు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, పాఠశాలలో ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు అందించలేదని అవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగి పోయిందని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. తక్షణమే బయ్యారంలో పరిశ్రమ ఏర్పాటు చేయాలని, అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు.ఈయాత్రలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, జిల్లా గర్ల్స్ నాయకురాలు సౌమ్య, మహేశ్వరి, శ్రావణి,భూక్యా రాజేష్, హరిచందర్, అరవింద్, కళ్యాణ్ పాల్గొన్నారు.

వామపక్ష పార్టీల పోరాట ఫలితమే... వంద పడకల ఆసుపత్రి మంజూరు

వామపక్ష పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్, కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రం, మున్సిపాలిటీ అయిన తర్వాత డివిజన్ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలనే ప్రజల చిరకాల కోరిక నేడు నెరవేరిందని వామపక్ష పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, బొల్లం అశోక్, కొత్తపల్లి రవి మంగళవారం తెలిపారు. తొర్రూరు ప్రభుత్వ దవాఖానాను వంద పడకల దవాఖానాగా మార్చాలని వామపక్ష పార్టీలు ముఖ్యంగా సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీల ఆధ్వర్యంలో చాలా రోజులుగా రౌండ్ టేబుల్ సమావేశాలు, వినతి పత్రాలు, రాస్తారోకోలు, వివిధ మార్గాలలో ఆందోళనలు చేపట్టిన దరిమిలా, ఈరోజు 100 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేస్తూ వచ్చిన జీవో పట్ల, వామపక్ష నాయకులు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవిలు వర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళ తెరిచి ప్రజల అవసరాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నందుకు స్థానిక మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పోస్టుమార్టం కేంద్రం కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ కూడా,నెరవేర్చి పోస్టుమార్టంలు తొర్రూరు దవాఖానాలో ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజా సమస్యల పోరాట వేదికద్వారా ఇంకా కొన్ని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా సబ్ ట్రెజరీ కార్యాలయం, ప్రత్యేక బాలికల పాఠశాల, ఓపెన్ ఆడిటోరియం, తొర్రూరు పట్టణ కేంద్రాల్లో సమగ్రమైన మురికి కాలువల నిర్మాణం ద్వారా, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని,అలాగే ప్రధాన రహదారి వరంగల్ ఖమ్మం హైవేలో తొర్రూరు పట్టణ కేంద్రంలో రోడ్డు ఎత్తుగా ఉండి, సాసర్ డ్రైనేజీ లోతుగా ఉండటం వల్ల షాపుల దగ్గరికి వెళ్లే ప్రజానీకం కిందపడి, కాళ్ళు, చేతులు విరిగిన పరిస్థితి కూడా ప్రస్తుతం నెలకొని ఉన్నది అన్నారు. దాన్ని కూడా అధిగమించి ఈ సమస్యలు పరిష్కారం చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ప్రజా సమస్యల పోరాట వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.



ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు...

తొర్రూరు డివిజన్ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డిలు అన్నారు.మంగళవారం 100 పడకల ఆసుపత్రికి ఆమోదం తెలిపినందుకు సీఎంకేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావుల చిత్రపటాలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసమే మంత్రి దయాకర్ రావు ఎనలేని కృషి చేయడం జరిగిందని, ఆయన కృషికి దగ్గ ఫలితమే ఈ వంద పడకల ఆసుపత్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు సునీత జై సింగ్,నరుకుటి గజనంద్, నాయకులు దొంగరి శంకర్, కర్ణ నాగ రాజు, కుర్ర శ్రీనివాస్, మనిరాజ్, గుండాల నర్సయ్య, దరవత్ బాలు, దామోదర రెడ్డి, సురేష్, రాము, అన్వేష్, హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వివిధ వార్డుల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అరకొర వసతులు, ఆటస్థలాల కరువు

సర్కారు బడులు తాగుబోతుల అడ్డాలు - సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నర్సింహులపేట

రాష్ట్రంలో తెరాస పాలనలో సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ చూసినా వసతుల కరువు, ఆటస్థలాల కొరత ఏర్పడి సరైన పర్యవేక్షణ లేకపోవడంవల్ల సాయంత్రం అయ్యిందంటే మందుబాబులకు, తాగుబోతులకు అడ్డాగా మారుతున్నాయని, తెరాస పాలనా వ్యవస్థలో ప్రభుత్వ విద్యకు ఎంతటి దుస్థితి చేకూరిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ ఆరోపించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలలో తెరాస పాలనలో ప్రభుత్వ విద్య కార్పొరేట్‌స్కూళ్లకి, ప్రభుత్వ వైద్యం కార్పొరేట్ హాస్పిటల్స్‌కి దారాదత్తమయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ మౌలికసౌకర్యాల పరిస్థితి లేదని, నూటికి 90 శాతం పాఠశాలల్లో విద్యార్థులకు



సరైన మూత్రశాలలు లేవంటే ఎంతటి దయనీయ పరిస్థితి నెలకొందో ఊహించవచ్చన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మార్చిన ఘనత గులాబీ దండుకు దక్కుతుందని, చివరకు ఆ తాగుబోతులకు ప్రభుత్వ పాఠశాలలు నెలవయ్యే దారుణ పరిస్థితి నెలకొందన్నారు.మండల కేంద్రంలోని. ప్రాథమిక పాఠశాల, హై స్కూల్‌లోని ప్రభుత్వ పాఠశాల మెయిన్ రోడ్డుకి ఆనుకొని ఉందని, దీనికితోడు పాఠశాలకు ప్రహరీకూడా లేదు కొంతమంది యువకులు సాయంత్రానికి తాగుబోతులకు అడ్డాగా మారిందని ఆయన అన్నారు.దేశ భవిష్యత్తు తరగతి నాలుగోడల మధ్యలో నిర్మితమవుతుందని ఆనాటి మహనీయులు చెప్పిన మాట గులాబీ దండు పాలనలో తాగుబోతుల అసాంఘిక కార్యకలాపాలు పాఠశాల తరగతి ఆవరణలో అదేవిధంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేకు ఏ మాత్రం చిత్తశుద్ధివున్నా తక్షణమే నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలను గేట్లు,నిర్మించి వసతుల కల్పనతో పాటు పోలీసుల పహారాను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.



ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

టిపియుఎస్ జిల్లా కోశాధికారి బొంగోని బాలరాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

ఉపాధ్యాయ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు టిపియుఎస్ జిల్లా కోశాధికారి బొంగుని బాలరాజ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసిల్దార్ యోగే శ్వరరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు జీవో 317 బాధిత ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు వారికి న్యాయం చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్య ధోరణి వీడి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ సుధాకర్, సోమయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా భీముడు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నర్సింహులపేట

మండల సమాఖ్య కార్యాలయంలో పనిచేసే వెలుగు సీసీ భీముడు జన్మదిన వేడుకలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేముల రజితారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీ భీముడు పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా వానాకాలం రెయిన్ కోట్లు అందచేశారు. సర్పంచి రజితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, ప్రాధమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ధర్మారపు గీతా, వివోలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా శాఖలో నిబంధనలకు పాతర : టీపీటీఎఫ్

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యాశాఖలో నిబంధనలకు విరుద్ధంగా మండల విద్యాధికారి పనిచేస్తూ అక్రమ డిప్యూటేషన్ల పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వర్లు, పి.వెంకట నరసయ్యలు విమర్శించారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాల్సిన ఎంఈఓ భగవాన్ తనఇష్టానుసారంగా వ్యవహరిస్తూ యదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. మండలంలో చాలా పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉపాధ్యాయులు కొనసాగుతున్నప్పటికీ సర్దుబాటు ఉత్తర్వులు జారీచేయడంలో ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం పనిచేస్తూ వ్యవస్థ ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాడన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సర్దుబాటు విషయంలో ఎంఈఓ భగవాన్ చేస్తున్న అక్రమ డిప్యూటేషన్లను పరిశీలించి వాటిని రద్దుచేయాలని,అధికార దుర్వినియోగానికి యదేచ్ఛగా పాల్పడుతున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కొందరు టూరిస్టులు ఇలా వస్తారు... అలా పోతారు...

అలాంటి వాళ్లను పట్టించుకోవాల్సిన పనిలేదు : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

అభివృద్ధి చెందిన కొన్ని పర్యాటక ప్రాంతాలకు టూరిస్టులు అలా వచ్చి... ఇలా వెళ్లిపోతూ... ఉంటారు. అలాగే అభివృద్ధి చెందిన పాలకుర్తి నియోజకవర్గానికి కూడా వచ్చి వెళుతున్నారని కొత్తగా వచ్చే వాళ్లు కూడా అలాగే వచ్చి వెళ్లిపోతారని వారి గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి ఎర్రబెల్లి ట్రస్ట్ తరఫున పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో ఉపాధి హామీ కూలీలకు లంచ్ కిట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఇన్నాళ్లుగా ఎవరూ పట్టించుకోని పాలకుర్తిని తాను ఎమ్మెల్యే అయ్యాక అన్ని రకాలుగా అభివృద్ధి పరచానని తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేసే నాయకులనే ప్రజలు ఆదరిస్తారని, గౌరవిస్తారన్నారు. తాను మొదటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయానని, ఆ తర్వాత దాన్ని గుణపాఠంగా తీసుకొని ప్రజల్లోనే ఉంటూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైనా జీవితాన్ని ప్రజలకే అంకితం చేశానని అందువల్లే తాను ఓటమి ఎరగకుండా గెలుస్తూ వస్తున్నానని మంత్రి తెలిపారు. అయితే ఈ మధ్య కొందరు నాయకులు ఎన్నికల సీజన్ వచ్చేసరికి ఏవేవో ఆశలతో నియోజకవర్గానికి వస్తున్నారని అలాంటి వాళ్ళ ఆశలను ప్రజలు అడియాసలు చేస్తారని మంత్రి తెలిపారు. ప్రజల ఆదరణ ఉన్నంతకాలం తనను ఎవరు ఏమీ చేయలేరన్నారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసి, మంచినీటిని ప్రజలకు అందించానని, పాలకుర్తి నియోజవర్గంలో కరోనా సమయంలో నిరుపేదలను, ప్రజలను అనేక విధాలుగా అందుకున్నామని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత కుట్టు శిక్షణ, ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. చదువుకున్న మహిళలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ శిక్షణ పూర్తి చేసిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఉపాధి హామీ కూలీలకు లంచ్ కిట్ల పంపిణీ

మంత్రి కేటీఆర్ జన్మదిన ఉత్సవాల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్, ఒక బ్యాగ్, అందులో సెల్‌ఫోన్ పెట్టుకోడానికి పాకెట్ వంటి సదుపాయాలతో కూడిన కిట్లను ఇస్తున్నామని మంత్రి చెప్పారు.పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, తొర్రూరు, మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని త్వరలోనే ప్రతి ఇంటింటికి ఈ టిఫిన్ బాక్సులు అందేలాగా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. తన బిడ్డ కొడుకు స్నేహితుల ద్వారా నిధులను సమీకరిస్తూ ప్రజలకు పంచుతున్నానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు.

డ్రైవింగ్ లైసెన్సుల కోసం దరఖాస్తుల వెల్లువ...

అలాగే యువత డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఒక్కొక్కరు కనీసం ఐదువేల రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని దీని నుంచి యువతను ఆదుకోవడానికి అతి తక్కువ ఖర్చుతో అర్హత ఉన్న వాళ్ళందరికీ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించే కార్యక్రమాన్ని ప్రారంభించగా, నియోజకవర్గంలో ఇప్పటి వరకు 8,500 మంది నుండి డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. మొత్తం పదివేల నుండి 12వేల వరకు ఈ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిస్తామని మంత్రి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న యువతకు లర్నింగ్ లైసెన్సులు పంపిణీ చేశామన్నారు. ఇదిలా ఉండగా, వేదిక మీదే మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మంత్రి చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యాపరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. కడియంను మంగళవారం విష్ణు ఐఏఎస్ అకాడమీ అధినేత పొగాకుల విష్ణువర్ధన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇటీవలి యూపీఎస్సీ ఫలితాల్లో ఆలిండియా ర్యాంకులు సాధించిన నేపథ్యంలో కడియం శ్రీహరి వారిని అభినందించారు. ముమ్మందు అకాడమీ ద్వారా మరిన్ని ర్యాంకులు సాధించాలని సూచించారు. కడియం ఫౌండేషన్ తరపునా ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చిల్పూర్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాది మంత్రి హరీష్ రావు

సీపీఎం జిల్లాకమిటి సభ్యుడు బోడ నరేందర్

నవతెలంగాణ-జనగామ

సిద్దిపేటలో అంగన్వాడీల సమావేశంలో మంత్రి హరీష్‌రావు కమ్యూనిస్టులను ఉద్దేశించి అవమానపరిచే విధంగా మాట్లాడడం, తన అవకాశవాదాన్ని బయట పెట్టుకున్నాడాని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యుడు బోడ నరేందర్ ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో మూడు నరేందర్ పాల్గొని మాట్లాడారు. మునుగోడులో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలలో ఉభయ కమ్యూనిస్టుల ఓటు బలంతోనే బిఆర్ఎస్ తన ప్రతిష్టను నిలుపుకున్నదనే విషయం మంత్రి హరీష్ రావు మరిచిపోయారన్నారు. కమ్యూనిస్టులు మాటమీద ఉంటారని ప్రజల ఎక్షం అయిన కమ్యూనిస్టుల బలంతోనే మునుగోడులో గెలిచామని పత్రికాముఖంగా అనేక సందర్భాలలో కమ్యూనిస్టులను కొనియాడిన హరీష్ రావు, అవసరం తీరగానే ఇప్పుడు కమ్యూనిస్టులకు కార్యకర్తలేరని, జెండాలు మోసే వారే లేరని మాట్లాడడం నిద్దురమన్నారు.అవసరం ఉన్నప్పుడు ఒక రకంగా అవసరం తీరాక మరో విధంగా మాట్లాడి తన ఊసరవెల్లి తనాన్ని బయట పెట్టుకున్నాడని అన్నాడు. హరీష్‌రావు పుట్టక ముందు నుండే ఎర్రజెండా ఎత్తుకున్న కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడుతున్నారనే విషయం హరీష్‌రావు గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజా సమస్యల పోరాటంలో హక్కుల పోరాటంలో ముందుండి పోరాడింది కమ్యూనిస్టులేనన్న జ్ఞానాన్ని ఆయన ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో కమ్యూనిస్టులను కలుపుకో కూడదన్న దురుద్దేశంతోనే, కమ్యూనిస్టులంటేనే భయపడుతున్న హరీష్ రావు పొసగని వాఖ్యలు చేశాడని తీవ్రంగా విమర్శించాడు. ప్రజలు ప్రజాతంత్ర వాదులు అభ్యుదయవాదులు హరీష్‌రావు అసమర్ధ ప్రకటనను ఖండించాలన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులను అవమానించి మాట్లాడిన హరీష్ రావుకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బోడ నరేందర్ ప్రజలను కోరారు. ఇప్పటికైనా హరీష్ రావు తన మాటలను వెనక్కి తీసుకోవాలని లేనియెడల ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించాడు. ఈ సమావేశంలో పొత్కనూరి ఉపేందర్, గురజాల లక్ష్మీనరసింహారెడ్డి, బెజ్జరబోయిన మల్లేశం, తాండ్ర ఆనందం, బోట్ల బాబు, పొత్కనూరి చారి తదితర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఫ్లిప్ కార్ట్ నందు డెలివరీ ఎగ్జిక్యూటివ్ గా పనిచేయుటకు జాబ్ మేళా

జిల్లా ఉపాధి అధికారి ఈ కుమారస్వామి

నవతెలంగాణ - ములుగు

ఫ్లిప్ కార్ట్ నందు డెలివరీ ఎగ్జిక్యూటివ్ గా పనిచేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి ఈ కుమారస్వామి మంగళవారం తెలిపారు. ములుగు జిల్లా నిరుద్యోగులకు తెలియ పరచునది ఏమనగా, ప్రవేటు రంగము నందు ఉద్యోగ అవకాశం కొరకు వరంగల్ లో పనిచేయుట కొరకు ఫ్లిప్ కార్ట్ కంపెనీ వారు అవకాశం కల్పిస్తున్నారన్నారు. అర్హత గలవారు వరంగల్ లోని ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐలో ఈనెల 26న జరిగే జాబ్ మేళా కు హాజరు కావాలని కోరారు. డెలివరీ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు 20 ఉన్నట్టు తెలిపారు. విద్యార్హతలు 10 వ తరగతి అని, వేతనం రూ. 12,000 ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 8297338888 సంప్రదించాలని ఆయన కోరారు.

మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన డీఎస్పీ రవీందర్

నవతెలంగాణ - ములుగు



ములుగు డిఎస్పీగా నూతనంగా బాద్యతలు చేపట్టిన ఎస్ రవీందర్ మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి డిఎస్పీ ఎస్ రవీందర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ, హార్టికల్చర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్ ఎరువుల విక్రయ కేంద్రంను తనిఖీ చేసి ఆన్లైన్ ద్వారా ఎరువుల విక్రయ ఈపాస్ నమోదును, స్టాక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2023 పంటకు జిల్లాలో అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే స్టాక్ పెట్టుకుని రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో సైతం ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుతో పాటు అంతర్ పంటల సాగు వల్ల ప్రతి సంవత్సరం సాధారణ ఆదాయం లభిస్తుందని అన్నారు. దీంతో పాటు ప్రభుత్వం అదనంగా ఎకరానికి 4 వేల 200 రూపాయల సబ్సిడీని అందిస్తుందని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు, ఆయిల్ పామ్ మొక్కలకు పెద్ద ఎత్తున సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దీనినిసంపూర్ణంగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వానాకాలం సాగు ప్రారంభించక ముందే వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, ఎస్ శ్రీధర్, ఏడిఏ ఏటూర్ నాగారం, కే శ్రీపాల్ ఏడిఏ ములుగు, హెచ్ఓ ఎం కళ్యాణి, ఆయిల్‌పామ్ ఎంఐ జి నవీన్, ఇంజనీర్ వి వినోద్ కుమార్, ఏటూర్‌నాగారం హెచ్ఓ జే వేణు మాధవ్ ఉన్నారు.

తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు



పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అన్నారు.తొలిమెట్టుపై జిల్లా కేంద్రంలో మండల రిసోర్స్ పర్సన్ లకు నిర్వహిస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం ప్రారంభించినటువంటి తొలి మెట్టు కార్యక్రమం మంచి ఫలితాలను ఇవ్వడం వలన పాఠశాల విద్యాశాఖ ఈ విద్యా సంవత్సరం దానిని మరింత బలోపేతం చేస్తూ ప్రతి విద్యార్థి ఆశించిన సామర్థ్యాలు సాధించేలా చర్యలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు తయారు చేసుకోవడం ఎక్కువ సమయం తీసుకుంటున్నందువలన విద్యాశాఖ నుండే పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు ప్రతి ఉపాధ్యాయునికి ముద్రించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. మాడ్యూల్స్ లో ప్రతి సబ్జెక్టు ప్రతి పాఠం యొక్క పాఠ్యప్రణాళికలు, సాధించవలసినటువంటి సామర్థ్యాలు అన్నీ కూడా పేర్కొనడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు వర్క్ షీట్స్ తో కూడినటువంటి పుస్తకాలు కూడా జిల్లా కేంద్రం చేరడం జరిగిందని, శిక్షణ కార్యక్రమం అయిపోయేలోగా ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్క్ బుక్స్ అందించబడతాయని వారు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకొని ఆశించిన ఫలితాలు విద్యార్థి నుంచి రాబట్టేలా కషి చేయాలని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం రోజు జిల్లా స్థాయిలో నిర్వహించిన కత్యమేళాలో రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడినటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వడ్డెరిగూడెం ఉపాధ్యాయుడు రాజేష్ ఎగ్జిబిట్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారులు అభినందించడం జిల్లాకు, విద్యాశాఖకు గర్వకారణమని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి 266 ప్రాథమిక పాఠశాలలు, 45 ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో 426 మంది ఉపాధ్యాయులకు ఈ విద్యా సంవత్సరం తొలిమెట్టు నిర్వహణలో భాగంగా సమగ్ర శిక్ష రూపొందించారన్నారు. ఐదు రోజుల పాఠ్యాంశ బోధన తరువాత ఆరవ రోజున విధిగా ఆ సబ్జెక్టులో ఆ పాఠ్యాంశానికి సంబంధించి విద్యార్థి ప్రగతిని అంచనా వేయడానికి మూల్యాంకనం చేయాలన్నారు. జిల్లాలో ఒకటో తరగతిలోని 3021 మంది విద్యార్థులు, రెండవ తరగతిలోని 3,050 మంది విద్యార్థులు, మూడో తరగతిలో 3120 మంది విద్యార్థులు, నాలుగవ తరగతిలో 2200 మంది విద్యార్థులు, 5వ తరగతిలో 2034 మంది విద్యార్థులకు అభ్యాస పుస్తకాలను అందజేశారన్నారు. ప్రతి విద్యార్థి నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధించటానికి పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు సమన్వయకర్త బద్దం సుదర్శన్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, సాంబయ్య, జిల్లా రిసోర్స్ పర్సన్ లు శ్రీరంగం, షర్మిల, రమేష్, రాజేష్ ,దేవి వరప్రసాద్, రాంబాబు, వివిధ మండలాల నుండి వచ్చినటువంటి మండల రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

బొల్లారంలో కమ్యూనిటీ కాంటాక్ట్

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం బొల్లారం గ్రామం ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఇందులో భాగంగా ఈ గ్రామంలోని మాజీ మిలిటెంట్ సభ్యులతో, గ్రామ ప్రజలతో గ్రామాలలో కదలికలపై, గ్రామం లోకి అనుమానిత వ్యక్తుల రాక పై ఆరాతీశారు.ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు భద్రతాబలగాలు పాల్గొన్నాయి.

వెంకటాపురం స్టేషన్‌ను సందర్శించిన ఏటూరునాగారం ఏఎస్పీ

నవతెలంగాణ-వెంకటాపురం



స్థానిక పోలీస్ స్టేషను ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతపురం స్టేషన్‌లోని అన్ని వర్టికల్ పనితీరును పరిశీలించారు. స్థానిక పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. సీఐ లు కాగితోజు శివప్రసాద్,బండారు కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణల ప్రకారం నడపాలి

నవతెలంగాణ-వాజేడు

జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఆరోగ్య కేంద్రాన్ని నడపాలని జిల్లా క్వాలిటి టీమ్ సూచించారు. మంగళవారం వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా క్వాలిటీ టీం సందర్శించింది. జాతీయ నాణ్యత ప్రమాణాల గురించి శిక్షణ ఇచ్చారు. ఏయిట్ కార్నర్‌లో ప్రోటోకాల్ ప్రకారం ఆరోగ్య కేంద్రాలు నడపాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అలం అప్పయ్య, డిస్ట్రిక్ క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, సరిత,మెడికల్ ఆఫీసర్స్ ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ మంకిడి వెంకటేశ్వర్రావు, వాజేడు వైద్య అధికారులు కొమరం మహేందర్, మధుకర్ సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో దంచికొట్టిన వాన



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ వ్యాప్తంగా కొన్నిచోట్ల పోలీసులు రాకపోకలు బంద్ చేశారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పత్తి, వరి పంటల్లో నీరు నిలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తొర్రూరు మండలంలో 55 చెరువులు నిండగా పలుచెరువులు మత్తడి పోస్తున్నాయి. నీటి ఉధతి క్రమంగా పెరుగుతుండడంతో సోమారం, గుర్తూరు గ్రామాల మధ్య, కంటాయ పాలెం, గుర్తూరు గ్రామాల మధ్య, తొర్రూరు నుండి రాకపోకలు నిలిచిపోయాయి. జనస్తాన్ పురం గ్రామంలో బానోతు వెంకటరామ్‌కు చెందిన ఐదువేల కోడి పిల్లలున్న ఫామ్ నీట మునిగడంతో కోళ్లు మృత్యువాతపడ్డాయి. సుమారు రూ.4లక్షలు నష్టం వాటిల్లిందని సమాచారం. భారీ వర్షాలకు మండల పరిధిలో ఐదు ఇండ్లు కూలిపోయినట్లు తాసిల్దార్ నాగేంద్రప్రసాద్ తెలిపారు. తొర్రూరులో ఒకటి, మడిపల్లిలో ఒకటి, హరిపిరాలలో ఒకటి, వెలికట్టే లో ఒకటి ఇండ్లు కూలిపోయాయి. నందనం, పంతిని, పర్వతగిరి ప్రాంతాలలో మత్తడులు అలుగు పోస్తుండడంతో తొర్రూరు నుండి నందనం వెళ్లే రెండు బస్సు సర్వీసులు, తొర్రూరు నుండి హనుమకొండ వెళ్లే ఆరు సర్వీసులు, నర్సంపేట వెళ్లే 8 సర్వీసులు, బొడ్లాడా, ఇనుగుర్తి ఒక సర్వీసు నిలిపివేశారు. దీంతో తొర్రూరు నుండి హనంకొండ, వరంగల్, నర్సంపేట, పలు గ్రామాలకు కు రాకపోకలు నిలిచిపోయాయి.

గూడూరు : మండల కేంద్రంలోని పాకాల వాగు బ్రిడ్జి పై నుండి వరద ఉధతి పెరగడంతో కేసముద్రం నెక్కొండ మండలాలకు గూడూరు మండలం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు భారీకేడ్‌లను ఏర్పాటు చేశారు. భీముని జలపాతం వరద ఉధతితో జలపాతం ఉద్రిక్తత పెరగడంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యటకులకు తాత్కాలికంగా అనుమతి నిలిపివేసి బ్యానర్లను ఏర్పాటు చేశారు. మండల పరిస్థితిని ఎప్పటికప్పుడు తాసిల్దార్ ఏం అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, పర్యవేక్షిస్తున్నారు. గాజుల గట్టు గ్రామంలో ఇప్పల తండా చెందిన బోడో శాంతి , సంగేపు నర్సమ్మ, పాట మీద గూడెంకు చెందిన పేనక వీరస్వామి ఇండ్ల కప్పులు కూలిపోయాయి. సర్పంచ్ పడిగే వసంత పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాలలో పాత గోడలు గహాలల్లో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తాసిల్దార్ సూచించారు. ఏజెన్సీ గ్రామాలైన మడ్డవాడ ఉట్ల కొంగర గిద్ద నేలవంచ దొరవారి తిమ్మాపురం గ్రామాల్లోని ఏజెన్సీ ప్రజలపై అధికారులు ప్రత్యేక దష్టి కేంద్రీకరించారు.

కాటారం : మండలంలోని పోతులవాయి వద్ద ఉన్న కల్వర్టు మంగళవారం ప్రమాదకరంగా ప్రవహిస్తాడంతో పోలీసులు ప్రజా భద్రతలతో భాగంగా రాకపోకలు నిలిపివేశారు. దామరకుంట నుండి గంగ పూరి వెళ్లే వాగు సైతం పొంగి పొర్లడంతో రెండు మూడు గంటలు రాకపోకలు బంద్ అయ్యాయి. పత్తి చేలకు కొంత నష్టం కలిగే వీలుంది. గ్రామాల్లో గొర్రె కాపరులకు ఈ వర్షం కూడా ఇబ్బందికరంగా మారింది.

టేకుమట్ల : సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పెద్దంపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో వరద నీరు చేరి బీభత్సం సష్టించింది. ప్రజలను స్థానిక ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సురక్షిత ప్రదేశాలకు తరలించారు. అనంతరం జెసిబి సహాయంతో వరద వీటిని తొలగించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. ఆయనవెం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది మధుకర్, హర్షిత రెడ్డి, సర్పంచ్ చిట్యాల వసంత, తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : జీన్నెల వాగు ప్రవహిస్తునడంతో మండల కేంద్రం నుండి గుండంరాజుపల్లి, పగిడిపల్లి ఇతర గ్రామాలకు వెళ్లేందుకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తెలియని వాళ్లు ప్రయాణం చేసి ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు వాగుకిరువైపులా అధికారులు కంచెలు ఏర్పాటు చేశారు. బ్రిడ్జి నిర్మాణం చేయాలని పలుమార్లు ప్రజలు ఎమ్మెల్యే, అధికారుల దష్టికి తీసుకెళ్లిన సానుకూలమైన హామీ ఏమి ఇవ్వలేదనే ఆరోపణలొస్తున్నాయి.

నెక్కొండ : మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రధాన రహదారులు

అధికారులకు సమాచారాన్ని అందించాలి

తాసిల్దార్ సుమన్

నవతెలంగాణ-చిట్యాల



భారీ వర్షాల కారణంగా మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన అధికారులకు సమాచారం అందించాలని తాసిల్దార్ సుమారు అన్నారు. మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చలి వాగు, మోరంచ, మానేరు వాగులు ఉధతంగా ప్రవహిస్తున్నాయి. కంటి చూపు మేర నీటితో నిండి ప్రమాద హెచ్చరికలు దాటి ప్రవహిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో చెరువులు కుంటలు , నిండు కుండలో తిలపిస్తున్నాయి గిద్ద ముత్తారం - కాల్వపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు తెగిపోవడంతో రెండు గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ఈ సందర్భంగా మండలం తాసిల్దార్ సుమన్ ఎంపీ ఓ రామకష్ణ లు మండలంలో పర్యటించి, తలెత్తిన ఇబ్బందులను తాత్కాలిక పనులతో మరమ్మతులు చేపడుతున్నారు. ఎలాంటి సమస్య ఉత్పన్నమైన తమకు సమాచారం అందించాలని కోరారు. పక్క గహాలు కాకుండా, పెంకుటిన్లు, మట్టి గోడలు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలన్నారు వర్షాకాలం సీజన్లో విద్యుత్ పట్ల పలు జాగ్రత్తలు పాటించాలని, కోరారు సురక్షితమైన ప్రదేశాల్లో నివాస ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మరో రెండు రోజులు తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆర్ ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవాగులో వ్యక్తి గల్లంతు

నవతెలంగాణ-వెంకటాపురం



సీతారాంపురం గ్రామ సమీపంలోని పెద్దవాగులో గాళాల తో చేపల వేటకు వెళ్లి భందయ్య గళ్లంతు అయిన సంఘటన మండల పరిధిలోనే తిప్పాపురం పంచాయితిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు. సీతారాంపురం గ్రామానికి చెందిన భందయ్య మరో ఇద్దరి తో కలిసి సమీపంలోనే పెద్దవాగు వద్దకు గళా లతో చేపల వేటకు వెళ్లారు.గాలం నీటిలో చెక్కుకోవడం తో తీసేందుకు నీటిలో కి వెళ్ళాడు.ఒక్కసారిగా నీటిలో మునిగి పోవడంతో మిగతా ఇద్దరు గ్రామలో కి వెళ్లి విషయం గ్రామస్థులకు తెలిపారు.గ్రామస్తులంతా కలిసి చెరువులో గాలింపు చేపట్టారు.

మేడిగడ్డ బ్యారేజీ 75గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహాదేవపూర్



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రభావం పెరుగుతుంది దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం వరద ప్రవాహం పెరగడంతో మేడిగడ్డ బ్యారేజీ 75 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహం పెరిగి మేడిగడ్డ బ్యారేజీకి 503450క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 75 గేట్లు తెరిచి అదే స్థాయిలో ఐదు లక్షల 79,730 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో 95.20 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. అన్నారం బ్యారేజీకి ఎగువ నుండి 111001 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజి మొత్తం 66 గెట్లకు గాను 4 గేట్లు ఎత్తి 3335 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకలను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.









రాకపోకలు నిలిచాయి. వరద ఉదతకి పలుచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. కసన్నతండాకు అతి సమీపంలో ఉన్న మంగలి తండా ప్రమాదానికి చేరుకుంది. మంగలి తండాకు దగ్గరలో ఉన్న సూరిపల్లి వాగు ఉధత పెరగడంతో వరద నీరు తండాలోకి చేరుకుంది. లోతట్టు ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులను డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆర్ఐ నరేందర్ పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రయాణాలు చేయకూడదు చేపల వేటకు వెళ్లకూడదని తగు సూచనలు సూచించారు. ఎలాంటి సమస్య వచ్చిన సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ఆకేరు వాగు చెక్ డ్యామ్ నుండి నీటి ప్రవాహం ఉదతంగా ప్రవహిస్తుంది. పక్కనే ఉన్న గంగమ్మ ఆలయం గుడి గోపురం కొద్దిగా కనబడే విధంగా చుట్టూ నీళ్లు ప్రవహిస్తూ భయంకరంగా నీటి ప్రవాహం పోతోంది. ది. ఇది చూసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శిస్తున్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ పర్యాటకులు నీటి మట్టానికి దగ్గర వెళ్లకుండా పోలీసులు గస్తీ కాస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న రవాణా మార్గంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

నెక్కొండ రూరల్ : నెక్కొండ మండలంలో వెంకటాపురం గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై వరద ప్రవహిస్తుండడంతో కానిస్టేబుళ్లు రవికుమార్, సారంగంతో పాటు సర్పంచ్ జీ కుమార్లు ప్రయాణికులను వరద ఉధతి నుంచి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వరద రోడ్లపై ప్రవహిస్తున్న వెంకటాపురం, గుండ్లపల్లి, నెక్కొండ-గూడూరు నెక్కొండ- నర్సంపేట తదితర ప్రాంతాలను నెక్కొండ సిఐ హతీరాం పర్యవేక్షించి ప్రజలకు పలు సూచనలు చేశారు. గూడూరు-నెక్కొండ మార్గంలో కల్వర్టు వద్ద వరదలో చిక్కుకున్న పాల వాహనాన్ని పోలిస్ కానిస్టేబుళ్ల ట్రాక్టర్ సహాయంతో బయటికి తీసుకొచ్చారు.

వేలేరు : వేలేరు మండలంలోని 14 గ్రామాల పరిధిలో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎల్లమ్మవాగు, మద్దెలవాగులు జలకలను సంతరించుకునానయి. ఎల్లమ్మవాగు జోరుగా ప్రవహిస్తుండడంతో కొత్తకొండ, వేలేరు గ్రామాల మధ్య రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. వేలేరు నుండి కొత్తకొండ మీదుగా భీమదేవరపల్లి మండల గ్రామాలకు వెళ్లాల్సిన వారు ఎర్రబెల్లి గ్రామం నుండి తిరిగివెళుతున్న పరిస్థితి నెలకొంది.

నరసింహులపేట : మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయంలోకి వరద నీరు చేరింది. కౌసల్యాదేవపల్లి ఆకేరువాగు బ్రిడ్జి పై నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. పలు ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయంలో భారీగా నీరు చేరింది. మండలంలోని పలు వాగులు బ్రిడ్జిని తహసిల్దార్ వివేక్, స్థానిక ఎస్సై సతీష్ పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్లపై చర్యలు తీసుకోవాలి

మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు

నవతెలంగాణ -తాడ్వాయి





మండలంలోని లింగాల బంధాల ఏజెన్సీలో ఆదివాసి రైతులకు ఖరాబైన, నకిలీ విత్తనాలు డీలర్లు అమ్ముతున్నారని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగ్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం లింగాల ఏజెన్సీ నుండి నవతెలంగాణ విలేకరితో ఫోన్లో మాట్లాడారు. రైతు సంక్షేమం గురించి ఎన్నో రకాల సౌకర్యాలు కల్పించిన లింగాల బంధాల ఏజెన్సీ రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన చెందారు. బంధాల గ్రామపంచాయతీ పరిధిలోని నర్సాపూర్ (పియల్) గ్రామానికి చెందిన మంకిడి సాంబశివరావు అనే ఆదివాసి రైతు పది రోజుల క్రితం పరిసర గ్రామమైన 'మామిడిగూడెం' గ్రామానికి చెందిన ఆదివాసి రైతులకు పెట్టుబడి పెట్టే సేట్, డీలర్ జనగాం సురేష్ అనే డీలర్ వద్ద ఒక బస్తా వరి విత్తనాలను కొనుగోలు చేసి తీసుకున్నాడని, ఆ బస్తాలోని వరి వంగడాలు మొత్తం ఖరాబై, నాసిరకంగా, మొలకలు వచ్చి ఖరాబై ఉన్నాయని ఆ రైతు రోధిస్తున్నాడని, మంకిడి సాంబశివరావు అనే ఆదివాసి గిరిజన రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆ రైతు విత్తనాలు వేయకుండా ఐదు ఎకరాల భూమి విత్తనాలు విత్తకుండానే నష్టపోయాడని ఆవేదనచెందారు. లింగాల బంధాల ప్రాంతంలో ఆదివాసి గిరిజనులను పెట్టుబడి రైతులకు పెట్టి ఇష్టం వచ్చినట్టుగా అధిక వడ్డీ లు తీసుకొని, ఆదివాసి గిరిజన రైతులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆవేదన చెందారు. లింగాల, బంధాల గ్రామపంచాయతీ లోని పెట్టుబడి పెట్టే బడా సేట్ ల నుండి ఆదివాసి రైతులను విముక్తి కల్పించాలని కోరారు. మంకిడి సాంబశివరావు అనే రైతు ఖరాబైన విత్తనాలతో సమయం దాటిపోయి పొలాన్ని బీడుగా ఉంచుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని లక్షల పంట పండే భూమి అలాగే ఉండిపోయిందని ఆదివాసి గిరిజన రైతన్న సాంబశివరావు కు న్యాయం చేయాలని కోరారు.



భారీవర్షంలోనూ జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండల కేంద్రంలోబ గ్రామ పంచాయితీ సిబ్బంది భారీ వర్షం లోనూ నిరసనలు తెలిపారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా జీపీ కారింకులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 20వ రోజు కొనసాగింది. మండల అధ్యక్షులు పాషి పాల్గొని మాట్లాడారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

చిట్యాల : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిబి కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 20 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు మేదరి రాజేందర్, కుమార్ పాల్గొని మాట్లాడారు. జిపి కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని అన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. జీపి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మండల జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌలి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు. రంజిత్. మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు

20 వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ - ములుగు

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ములుగు జిల్లా ములుగు మండలంలో నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం కు 20 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ, ఓరుగంటి. రఘు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పట్ల ప్రభుత్వం ఇప్పటివరకు చర్చలకు పిలవకపోవడం దారుణమని, నా యొక్క డిమాండ్లు చాలా చిన్నవి గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి కార్మికునికి పర్మెంటు చేయాలనీ, ప్రభుత్వ బడ్జెట్ ద్వారా వేతనాలు ఇవ్వాలి కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పిఆర్సి ప్రకారం 19500 వేతనం చెల్లించాలనీ, ప్రతి కార్మికునికి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలనీ, ప్రమాదంలో చనిపోయిన కార్మికునికి 10 లక్షల రూపాయలు చెల్లించాలనీ, కార్మికుడు చనిపోతే వారి దాన సంస్కారాల కొరకు 30 వేల రూపాయలు గ్రామపంచాయతీ ఇప్పించేందుకు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. జీవో నెంబర్ 51 రద్దు చేయాలనీ, జీవో నెంబర్ 60 ప్రకారం 15600,19500 ఇవ్వాలని, ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్ జితేంద్ర చారి, 30 గ్రామపంచాయతీల సిబ్బంది, పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునః ప్రతిష్ఠ నిర్మాణానికి గణపురం మండల కేంద్రానికి చెందిన దుగ్యాల అమతమ్మ ఆగమరావు దంపతుల కుమారుడు దుగ్యాల వెంకటనారాయణ రావు స్వరూప దంపతులు ఆలయ కమిటీ కి రూ.10,016 వేల ను మంగళవారం విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణం లో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన వెంకటనారాయణ రావు స్వరూప దంపతులకు కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం పునః ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, మామిండ్ల మల్లికార్జున గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, చిలువేరు ఉదయాకర్, వార్డు సభ్యులు గంధం ఓదాకర్, రౌతు కిషోర్ పాశికంటి రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సిఐ కరుణాకర్ రావుకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేసిన సిహెచ్ కరుణాకర్ రావు సిఐగా ప్రదోన్నతి పొందడంతో మంగళవారం పలువురు సర్పంచుల ఫోరం సభ్యులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా పసర పోలీస్ స్టేషన్ లో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రాంనగర్ సర్పంచ్ భూక్యా మోహన్ రాథోడ్ మాట్లాడుతూ ఎస్సైగా పసరా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన సిహెచ్ కరుణాకర్ రావు మండల ప్రజలందరికీ సుపరిచితుడు గా ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని అన్నారు. సీఐగా పదోన్నతి పొందిన కరుణాకర్ రావు అక్కడ కూడా మంచి పేరు ప్రతిష్టలను సంపాదించుకొని మరో పదోన్నతిని సాధించాలని కోరారు. అనంతరం సర్పంచులు కరుణాకర్ రావుకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. చల్వాయి సర్పంచ్ వీసం సమ్మయ్య, బాలాజీ నగర్ సర్పంచ్ భూక్య మౌనిక వినోద్, లక్ష్మీపురం లావుడియా స్వాతి వాగా,గాంధీనగర్ సర్పంచ్ భూక్య సుక్యా పసర సర్పంచ్ ముద్దబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకిష్టాపూర్ టి గ్రామానికి చెందిన కౌడగాని ప్రవీణ్, గర్మిళ్లపల్లికి చెందిన సుంకరి పెల్లీ శివ ఇటీవల మృతిచెందాడు. మంగళవారం జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతమ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచులు గునిగంటి మహేందర్, నల్లబెల్లి రమ రవీందర్, మండల నాయకులు మొగిలి, లింగారెడ్డి, నరేష్, రాజు, యువజన నాయకులు అక్రమ్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మినీ బస్సు డ్రైవర్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కుదురుపల్లి సమీపంలో మంగళవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి చెట్టు రోడ్డుపై అడ్డంగాపడిపోయింది. మహాదేవపూర్ గుడ్ మార్నింగ్ స్కూల్ బస్సుడ్రైవర్ మెరుగు రోశయ్య పిల్లలను తీసుకొని వెళుండగా రోడ్డుకు అడ్డంగా చెట్టు పడటం గమనించి చెట్టును తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. అతని పలువురు అభినందించారు

నూతన ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై బి ఓంకార్ యాదవ్ ను ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ జిల్లా, మండల ఎమ్మార్పీస్ నాయకులతో కలిసి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ఎస్సై ఓంకార్ యాదవ్ గారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమాజంలో జరుగుచున్న అన్యాయ అక్రమాలు, పోలీస్ శాఖ ప్రాముఖ్యత గురించి చర్చించారు. పోలీస్ శాఖ అండగా ఉండాలని ఆకాంక్షించారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్, జిల్లా సీనియర్ నాయకులు గజ్జల రాజేందర్, పుల్లూరి లక్ష్మణ్, గజ్జల సంపత్, మంతెన సారంగపాణి, మండల కన్వీనర్ గజ్జల ప్రశాంత్ ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
బుధవారం 26 జూలై 2023

వర్ష బీభత్సం

దృశ్యమాలిక




బయ్యారంలో...



అకేరు వాగు...





గూడూరులో...



గూడూరులో...





కొత్తగూడలో...



నర్సంపేట పాకాలలో...



నర్సంపేట ముగ్దుంపురలో...



తొర్రూరులో...



వేలేరులో...



నర్సంపేటలో...



కొత్తగూడలో...



మల్హర్‌రావులో...



నడికూడలో...





నర్సింహులపేటలో...



నెక్కొండలో...



శాయంపేటలో...

